నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-వర్ధన్నపేట



కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటున్నానని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలం కట్య్రాల గ్రామం నుండి వరంగల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధనపేట శాసనసభ్యులు అరూరి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీల నుండి టీఆర్ఎస్ పార్టీ లో 50 మందికి పైగా చేరడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై బీఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట లో మూడో సారి బీఆర్ ఎస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్ట పడాలని కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటు వారి కష్ట సుఖాల్లో తోడుగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, ముత్యాల సాంబయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాళ్ల భవన నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీని అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని బూర్గుమళ్ల గ్రామానికి సంబంధించి గౌడ, మహిళా కమ్యూనిటీ హాల్ ల భవన నిర్మాణానికి సంబందించిన రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసిన ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కుల పెద్దలకు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఇందిర జితేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వేణు, గ్రామపార్టీ అధ్యక్షులు రాపాక వెంకట్, నాయకులు జనార్ధన్ రెడ్డి, శ్రీను, రాజశేఖర్, ఎల్లగౌడ్, రామలింగం, పూజారి విజయ్, జ్యోష్ణ, శ్రావణి, కవిత స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కుల పెద్దలు, మహిళా సంఘ ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత

సరైన సేవలు అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మంత్రి ఎర్రబెల్లి దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రం లోనే ఎక్కడా లేని విధంగా అన్ని హంగులతో గ్రూప్ అటాక్ స్టేషన్ గా పేరొందిన పర్వతగిరి పోలీస్ స్టేషన్ (సర్కిల్) లో సరైన పోలీస్ సిబ్బంది లేక ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారు.వాస్తవంగా ఈ పోలీస్ స్టేషన్‌లో 21 మంది పోలీస్ సిబ్బంది ఉండాలి .ప్రస్తుతం వున్నది కేవలం 13 మంది మాత్రమే పి సి లు వున్నారు. ఇందులో 5 గురు వేరే స్టేషన్లకు అటాచ్ చేయగా మిగిలిన 8 మంది మాత్రమే ఉన్నారు. కాగా అందులో పెట్రో కార్ కు ఇద్దరు,కోర్టుకు ఇద్దరు,కోర్టు సమన్ల కు ఒక్కరూ,కంప్యూటర్ సిస్టం కు ఆపరేటర్ లు ఇద్దరు,రైటర్ ఒక్కరూ వున్నారు.ఈ స్టేషన్ లో నలుగురు హెడ్ కానిస్టేబుల్ వుండాలనే ప్రతిపాదనలు ఉన్నా కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఈ స్టేషన్ సర్కిల్ పరిధిలో సంగెం,ఐనవోలు పి ఎస్ లు వుండగా ఒక సి ఐ (వర్తులాధికారి) వున్నాడు.కానీ ఆ సి ఐ అందుబాటులో వుండాలనే వుత్తర్వులు వున్నప్పటికీ సంబంధిత సి ఐ మామునూరు లో ఉంటున్న క్రమం లో పూర్తి స్థాయిలో సేవలు అందటం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి.అలాగే మహిళలకు సంబంధించి వారి ఇబ్బందులు,సమస్యలు విన్నవించుకోవడానికి ఫిర్యాదు చేయడానికి ఒక మహిళా కానిస్టేబుల్ ను కూడా నియమించాలని పలువురు కోరుతున్నారు.అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చి వారి ఆరోపణలు చెప్పుకోవడానికి (పిటిషన్) లు సమర్పించడానికి ఎవరు అందుబాటులో లేకుండా వుండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి ఒక మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ప్రస్తుత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లు పుట్టిన గడ్డపై సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సరైన పోలీస్ సిబ్బంది లేక పోతే ఎలా ? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి స్వగ్రామానికి తరుచూ వస్తూ పోతూ ఉండే అవకాశం ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టి సారించి పోలీస్ స్టేషన్‌లో పూర్తి స్థాయిలో సిబ్బంది వుండే విధంగా, ఖాళీగా ఉన్న ఎనిమిది మంది పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రవీణ్

నవతెలంగాణ-వరంగల్



ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించి పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ దివ్య అధ్వర్యంలో శుక్రవారం జిల్లా కార్యాలయం పరిపాలన అధికారి శ్రీకాంత్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ పరిపాలన అధికారి జయలలిత లకు వేరువేరుగా ముందస్తు సమ్మె నోటీసు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 ఏళ్ల గా పనిచేస్తున్న 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు గ్రామ పంచా యతీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచా యతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించి పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 2014-15 సంవత్స రంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను కార్వీ సంస్థ ద్వారా నియామకాలు జరిగాయి అలాగే కార్వీ సంస్థతో ఒక సంవత్సరం ఒప్పందం గడువు ముగిసింది తదనంతరం ఈ పంచాయతీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలను పారదర్శకంగా సులభతరంగా అందజేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ సేవలు అవసరమని మా అభ్యర్థన పరిశీలించిన పంచాయతీరాజ్ కమిషనర్ కార్వీ సంస్థ ద్వారా నియమకమైన 1172 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ పంచాయతీ అప్లికేషన్ పై అనుభవం గడించి యున్నందున ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో 31 మార్చ్ 2016 మళ్లీ విధుల్లోకి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల, ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. స్పందించిన అధికారులు ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగ శైలజ, ప్రధాన కార్యదర్శి పిండి రమేష్, కోశాధికారి సంతోష్ కుమార్, ఆపరేటర్లు బాబు, గుణ సురేష్, ప్రణవ్, నవీన్, సతీష్, ఓమ సురేష్, షబానా, సునీత, అనిత స్రవంతి మౌనిక సరిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి తోనే పేదలకు ఆవాసాలు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గహలక్ష్మి పథకం తోనే పేదలకు ఆవాసాల ఏర్పాటు జరుగుతుందని పర్వత గిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు.గహలక్ష్మి పథకం క్రింద మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గుపోసి 10 మంది నిరుపేదలకు భూమి పూజ చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదల కు గహలక్ష్మి క్రింద సొంతంటి కలను సాకారం చేయడానికే సి ఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నూనె ఏకాంతం, నీరటి బుచ్చమ్మ, నాగుల బాబు, చిదురు రజిత, చింతకుంట్ల కిష్టయ్య, గడ్డం చేరాలు, చిరుకొండ కొమురయ్య, చిదురు మల్లేశ్, పిసరీ వెంకటస్వామి, తుంగ రాజు తదితరులు ఉన్నారు.

నేడు ప్రత్యేక ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్

నేడు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ వరంగల్ ఆదేశానుసారం జిల్లాలోని ప్రతి నాలుగవ శనివారం దివ్యాంగులకు వయో వద్ధులకు స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగు తుందని మహిళా శిశు ,డివ్యాంగుల, వయో వద్ధుల సంక్షేమ జిల్లా అధికారి శారద ఒక ప్రకట నలో తెలిపారు. బాధితులు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జిల్లా కలెక్టర్ వరంగల్ సమావేశ మందిరంకు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఔను ..వారిద్దరూ ఒక్కటయ్యారు..'స్టేషన్'లో మారనున్న సమీకరణాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం (ఎస్సీ) బిఆర్ఎస్‌లో వారిద్దరూ ఒక్కటయ్యారు. ఎవరా ఇద్దరు ? అనుకుంటున్నారా... ? ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి. శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వీరిద్దరితో చర్చలు జరిపారు. రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం ఈ చర్చల్లో పాల్గొన్నారు. 'తాటికొండ' రాజకీయ భవిష్యత్తుపై మంత్రి కేటీఆర్ హామినిచ్చి 'స్టేషన్'పై గులాబీ జెండా ఎగురేయాలని హితబోధ చేశారు. దీంతో 'తాటికొండ', 'కడియం' ఒక్కటయ్యారు. ఇక ప్రచారం చేయడమే మిగిలింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం ఉరుకలేస్తుంది. సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించాక స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నాటకీయ పరిణామాలు జరిగిన విషయం విదితమే. తాజా రాజీతో బిఆర్ఎస్ నేతలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి పేరును ప్రకటించాక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీ మారుతారన్న చర్చ సర్వత్రా వినిపించింది. పరస్పరం ఇద్దరూ విమర్శలు చేసుకోవడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. దీంతో వీరిద్దరి మధ్య సయోధ్య కష్టమేనన్న ప్రచారం జరిగింది. ఈ క్రమంలో తాజాగా శుక్రవారం ప్రగతిభవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డిల సమక్షంలో చర్చలు జరిపారు. 'తాటికొండ' రాజకీయ భవిష్యత్తుకు మంత్రి కేటీఆర్ హామినిచ్చి 'స్టేషన్'లో గులాబీ జెండా ఎగురవేయాలని నేతలకు చెప్పారు. దీంతో సంతృప్తి చెందిన 'తాటికొండ', 'కడియం'ను అభినందించారు. ఇద్దరు నేతల మధ్య చర్చలు ఫలప్రదం కావడంతో 'స్టేషన్'లో బిఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

'స్టేషన్'లో మారనున్న సమీకరణాలు

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల మధ్య విభేధాలు సమసిపోవడం కష్టమేనని అందరూ భావించారు. పార్టీ నాయకత్వం ఇద్దరు నేతలను ప్రగతిభవన్‌కు పిలిచి సయోధ్య కుదర్చడంతో ఇక నియోజకవర్గంలో ప్రచారాన్ని ముమ్మరం చేయడానికి పార్టీ నేతలు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక 'తాటికొండ', 'కడియం' రెండు వర్గాలు ఒకటై పనిచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 1994 ఎన్నికల్లో మొట్టమొదటిసారి కడియం శ్రీహరి టిడిపి అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఘన విజయం సాధించారు. అనంతరం 1999 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో అప్పటి వరకు వరుసగా రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే లేకపోవడం గమనార్హం. 'కడియం' నాడు రెండుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. 2004 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా గుండె విజయరామారావు విజయం సాధించారు. 2008లో టిడిపి అభ్యర్థిగా కడియం శ్రీహరి ఉప ఎన్నికల్లో విజయం సాధించారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ తాటికొండ రాజయ్య తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012లో మరోమారు డాక్టర్ టి. రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018లోనూ టిఆర్ఎస్ అభ్యర్థిగా రాజయ్య గెలిచారు. 2014 ఎన్నికల్లో 58 వేల మెజార్టీతో గెలిచిన తాటికొండ రాజయ్య 2018



ఎన్నికల్లో 35 వేల మెజార్టీతో విజయం సాధించారు. ఉప ఎన్నికలతో కలుపుకొని డాక్టర్ తాటికొండ రాజయ్య నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించగా, కడియం శ్రీహరి ఉప ఎన్నికలతో కలుపుకొని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం శ్రీహరి పోటీ చేయనున్నారు. గెలుపే లక్ష్యంగా 'కడియం' ఇప్పటికే తనదైన శైలిలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శల నేపథ్యంలో ప్రచారాన్ని నిలిపివేశారు. తాజాగా ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదరడంతో మళ్లీ ప్రచారాన్ని ప్రారంభించే అవకాశముంది. సమిష్టిగా ప్రచారాన్ని ప్రారంభించి భారీ మెజార్టీతో విజయం సాధించడానికి 'కడియం' వ్యూహాత్మకంగా పావులు కదుపనున్నారు.

కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-గీసుకొండ

కేసీఆర్ పరిపాలనలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని మరియపురం ఎస్.ఎస్.గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన 432 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందించే గృహలక్ష్మి పథకం మహిళల పేరుపైనే ప్రవేశపెట్టిందని, .మొదటి విడతలో ప్రతి నియోజక వర్గానికి 3000 కేటాయించడం జరిగిందన్నారు. .ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేస్తే విడతల వారీగా డబ్బులు కూడా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. వరంగల్ జిల్లాలో మొదటగా గృహలక్ష్మి పథకం మంజూరు పత్రాలు పరకాల నియోజకవర్గంలో పంపిణీ చేసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గానికి 3 వేల చొప్పున ఒక్కొక్కరికి రూ.3 లక్షల సాయం అందించనున్నామని, దరఖాస్తుల ఆధారంగా ప్రత్యేక బందాలు సర్వే చేసి జాబితాను పారదర్శకంగా రూపొందించడం జరిగిందన్నారు.మొదటి విడతలో లబ్ధి పొందని వారు నిరాశపడొద్దని,గహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదవారి కల నెరవేర్చడమే లక్ష్యంగా చేసుకొని గహలక్ష్మి పథకాన్ని సీఎం కేసీఆర్ గారు ప్రవేశపెట్టారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం వర్తింప చేస్తామని తెలిపారు.మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులకు బెడ్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తే మొదటి విడత నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ పథకంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాలు ఎవరు నమ్మవద్దని వారు తెలిపారు.గత ప్రభుత్వాల హయాంలో వారి అనుచరులకు పథకాలు అందచేశారు కానీ,ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. నేడు సిఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా ప్రజలకు నేరుగా లబ్ధిదారులకు అందుతు న్నాయని తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణలో ఉన్న పరిస్థితులు,ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ప్రజలు గమ నించాలని,సిఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని ఎంతలా అభివృద్ధి చేశారో ప్రజలు గ్రహించాలని,యువకులు తెలియచెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి భీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,వైస్ ఎంపిపి రడం శ్రావ్య భరత్,ఎంపిడివో వీరేశం,ఎమ్మార్వో రియాజుద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరగోని రాజ్ కుమార్,యూత్ అధ్యక్షులు శిరిషే శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు,సొసైటీ చైర్మన్లు, రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమ పూజలో ఎస్ఎస్ కే సమాజ్

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ మట్టవాడ బొడ్రాయి ప్రాంతంలో ఎస్ఎస్‌కే సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం 200 మంది మహిళలు గణనాధుని సన్నిధిలో కుంకుమార్చన పూజలు చేశారు. పూజకు కావలసిన వస్తు సామాగ్రి తో పాటు అల్పాహారం ప్రసాదాన్ని ఉచితంగా ఎస్ ఎస్ కె సామాజిక సేవ వారు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఎస్ కె సమాజ్ అధ్యక్షులు ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ దీపక్ శోధన్, మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని నేడు ఎస్ఎస్కే సమాజ్ భవన్లో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించు కున్నరని అన్నారు. గణనాథుడు అందరి కోరికలు తీరుస్తాడని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోనేరీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి టంకు నాగరాజు, కోశాధికారి మామిడి రామకష్ణ, కార్యదర్శి మాలాంటి ధర్మరాజు ఉత్సవ శాఖ చైర్మన్ అలజ పూరి రాజశేఖర్, ఎస్ ఎస్ కె సేవా సమాజ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు అమలు చేయకపోవడం దురదృష్టకరం



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 436, 32 లో ప్రభుత్వ భూములను కబ్జాకోర్లు ఆక్రమించిన, హద్దులు గుర్తించాలనే కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకపోవడం దురదష్టకరమని గొర్ల కాపరుల సంఘం జిల్లా కోశాధికారి బొడ్డు రవి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం చేపట్టిన నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు హాజరై ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములను రక్షించమని కలెక్టర్ ఆదేశాలు అమలుపరచమని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తే జైలుకు పంపించడం హాస్యస్పదమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ ఆదేశాలు అమలుపరిచి ప్రభుత్వ భూములను రక్షించి పేదలపై అక్రమ కేసులు బనాయించిన బొబ్బల యాదవ రెడ్డి పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉంద్రాతి శీను, గుడిసెవాసుల సంఘం నాయకులు కవిత,రాధ, రమ, కౌశల్య, శాంతమ్మ సమ్మక్క,యశోద, వీరమ్మ, విజయ, సౌమ్య, సర్దార్ ప్రతాప్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద ప్రైవేటీకరణ విధానాలు దేశానికి మంచిది కాదు

మోడీ విధానాలతో శ్రీలంకకు పట్టిన గతే మన దేశానికి పడుతుంది

సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదం ప్రైవేటీకరణ విధానాలతో శ్రీలంకకు పట్టిన గతే మన దేశానికీ పడుతుందని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు.సిపిఎం వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో మూడు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని, ప్రజా ఉద్యమాలతో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా సరళీకత ఆర్థిక విధానాలు అమలు జరిగిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలినాయని అందుకు శ్రీలంక నిదర్శనమని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకత విధానాలు దేశానికి ప్రజలకు తీవ్ర నష్టదాయకంగా అని అన్నారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మిన ఘనకీర్తి మోడీకే దక్కిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అంటే దేశ సంపద, ప్రజల సొత్తు అని వాటిని స్వదేశీ విదేశీ బహుళజాతి కంపెనీలకు అమ్మేస్తూ అంబానీ, అదాని వంటి బడాబాబులు తప్ప ఈ దేశంలో ఉన్న కోట్ల మంది ప్రజలు మోడీకి కనిపించడం లేదని అన్నారు . కార్మిక



హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు ఊడిగం చేసే లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటే ఘోరంగా దేశాన్ని దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రజలకు కష్టాలు దోపిడీదారులకు సుఖాలు ఇది మోడీ పాలన అని, ప్రజా ఉద్యమాలతో మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు . మాలోతు సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్లు పూర్తయినాయని, ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కమ్యూనిస్టుల తోనే ప్రజలకు మేలు జరుగుతుదని, ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాల కు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు, ఏరియా శాఖ కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి: సీపీ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-వరంగల్

త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక లను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ అధికా రులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిష నర్ అధికారులకు సూచించారు.అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై కమిషనరేట్ పోలీస్ అధికారులతో కేయుసి సెనెట్ ప్రాంగాణ ములో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ ఎన్నికలు తేదీలు ప్రకటించిన అనంతరం ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత చేయాల్సిన విధులు, ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల సమాచార సేకరణ, మద్యం, డబ్బుల పంపిణీ పై దష్టి పెట్టాలి ఎన్నికల వేళ ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేసేందుకు డబ్బులు, మద్యం, బహుమతు లను పంపిణీ సమయంలో దొరికితే ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి సెక్షన్లు నమోదు చేయాలి పోలీస్ స్టేషన్ల పరిధిలో చెక్ పోస్టులు ఏర్పాటు, డబ్బు, మద్యం పంపిణీ మార్గాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలు, అలాగే గంజా యి, గుడంబా, పటిక నియంత్రన, రౌడీ షీటర్ల బైండోవర్లు లపై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో డీసీపీ లు దాసరి మురళి ధర్, రవీందర్, అబ్దుల్ బారి, సీతారామ్, అదనపు డీసీపీ లు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు పాల్గొన్నారు.

కీటకజనిత వ్యాధులు ప్రభలకుండా చర్యలు : మేయర్

నవతెలంగాణ-వరంగల్

మలేరియా, డెంగ్యూ, కీటకజనిత వ్యాధులు, ప్రభలకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో శానిటేషన్,మలేరియా అధికారులు సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమన్వయ సమా వేశం లో పాల్గొని సమర్థవంతంగా నిర్వహించు టకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యం లో దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా వ్యాధులను నియంత్రించ వచ్చునని ఫాగింగ్,ఆయిల్ బాల్స్ వేయడం, మురికి కాలువలు శుభ్రం చేయడం నిరంతరం గా జరగాలని, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, హెల్త్ ఇన్స్పెక్టర్ లు సమన్వయంతో పర్యవేక్షిం చాలని, స్వచ్చతాహి సేవా కార్యక్రమం లో భాగం గా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు కు అనుగుణం గా కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాల ని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సీఎం హెచ్ఓ డా రాజేష్, బయాల జిస్ట్ మాధవ రెడ్డి,శానిటరీ సూపర్ వైజర్స్ సాంబ య్య, భాస్కర్,నరేందర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ లు,హెల్త్ ఇన్స్పెక్టర్ లు,హెల్త్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



వినాయక సన్నిధిలో మహా అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. డి ఆర్ వి ఎస్ ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని సన్నిధిలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం జగదీష్ క్యాటరింగ్ అధినేత రాతీపెల్లి పరమేష్, పద్మ దంపతుల కూతుళ్ళు పద్మ ,తేజస్వీ సహకారంతో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దేశ పేట్ రోడ్డు వర్తక సంఘం శాశ్వత అధ్యక్షులు లయన్ ఆడేపు రవీందర్, చేతుల మీదుగా దాతలు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అన్నదాన దాత పరమేష్ మాట్లాడుతూ వినాయకుని సన్నిధిలో అన్నార్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మనసుకు సంతోషాన్ని ఇస్తుందని ప్రతి సంవత్సరం వినాయకుడు తనకు ఇచ్చిన శక్తిలో కొంత అన్నార్తులకు కేటాయిస్తానని అన్నారు. కోరిన కోరికలు తీర్చే వినాయకుని దయతో క్యాటరింగ్ చక్కగా నడుస్తుందని అందుకే ప్రతి సంవత్సరం వినాయకుని సేవలో తరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వి ఎస్ కార్యదర్శి వీ. విజయభాస్కర్ రెడ్డి , శిరూప మదన్, ఆడెపు ప్రశాంత్ కుమార్, మార్గం నాగరాజు, కనుగంటి అశోక్, గోరంటాల రవి, నేరెళ్ల ప్రవీణ్ , పూర్ణచందర్ సౌరవ్ కార్తికేయ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం || సెప్టెంబర్ 23, 2023 || www.navatelangana.com

ఒకటైన రాజయ్య, కడియం శ్రీహరి

నవతెలంగాణ-ధర్మసాగర్



ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఒకటైన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు సామాజిక మాధ్యమాల్లో శుక్రవారం చిక్కర్లు కొడుతున్నాయి. ఇరువురి కలయికతో బీఆర్ఎస్‌లో అసమ్మతి చల్లారిందని, ఉప్పు, నిప్పులా ఉన్న నేతలు ఒకటవడం బీఆర్ఎస్‌కు మంచి శుభ పరిణామాన్ని సూచిస్తు న్నాయన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో హైకమాండ్ తరపున పల్లా రాజేశ్వర్ శుక్రవారం ఇద్దరు నేతలను పిలిపించి సముదాయించారు. ఈ కలయికలో తాటికొండ రాజయ్యకు పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్టు బోగట్ట. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో కడియం, తాటికొండ ఒకటైన నేపథ్యంలో నియోజకవర్గంలో వివిధ పార్టీలు రాజకీయ విశ్లేషకులు మేధావులు ఏం జరగబోతుందో తెలియని అయోమయాలకు గురవుతున్నారు. వీరి కలయిక వల్ల జరిగే పరిణామాలకు కాలమే నిర్ణయిస్తాయని గుసగుసలాడుకుంటున్నారు.

మత్స్య భవన్ కొరకు స్థల పరిశీలన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పెద్దమ్మగడ్డ ఆజార హాస్పిటల్ ప్రక్కన మత్స్య భవన్ కొరకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌తో కలిసి చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ జిల్లా మత్స్యకారుల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో సహకార భవనం కొరకు ప్రభుత్వానికి న రోజు చెల్లించి 1700 గజాలు పెద్దమ్మ గడ్డ నందు కేటాయించడం జరిగింది అన్నారు. పెద్దమ్మ గడ్డ స్థానికులు, మత్స్యకారుల సంఘం నాయకులు, ఫిషరీస్ విభాగం అధికారులు రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. స్థలాన్ని మత్స్యకారులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు, రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బుస్స మల్లేశం బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, బైరి ప్రశాంత్, పుల్లూరి గోపాల్ రావు, వాలుగొండ రాజు, చక్రి, తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత పాత్ర కీలకం

షైన్ విద్యా సంస్థల చైర్మెన్ మూగల కుమార్‌యాదవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత పాత్ర కీలకమని షైన్ విద్యా సంస్థల చైర్మెన్ మూగల కుమార్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాస్ రోడ్డు షైన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో షైన్ విద్యా సంస్థల డైరెక్టర్లు జక్కుల శ్రీనివాస్‌యాదవ్, రాజేంద్రకుమార్‌యాదవ్, రమేష్‌యాదవ్ సహకారంతో నిర్వహించిన అబ్లాడ్ యాప్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అబ్లాడ్ యాప్‌అనేది కష్ట కాలంలో ప్రాణాపాయ స్థితిలో పేషెంట్‌కి డోనర్‌కి మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో అబ్లాడ్ యాప్ అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అబ్లాడ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని మరో 10 మందికి అవగాహన కల్పించాలని కోరారు. షైన్ డైరెక్టర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అబ్లాడ్ యాప్ అనేది ప్రతి నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప సంజీవని మరియు పేదల ఆపన్న హస్తం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అబ్లాడ్ యాప్ డాక్టర్ జగదీశ్ బాబు యలమంచిలిని షైన్ విద్యాసంస్థల యాజమాన్యం, సిబ్బంది తరపున ప్రత్యేకంగా అభినందించారు. షైన్ డైరెక్టర్ రాజేంద్ర కుమార్‌యాదవ్ మాట్లాడుతూ సోనుసూద్ లాంటి సామాజిక సేవ బాధ్యత గల బాలీవుడ్ నటుడు ఈ అబ్లాడ్ యాప్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి మొబైల్‌లో అబ్లాడ్ యాప్ ఉండాలని కోరారు. అబ్లాడ్ యాప్ విశిష్టత తెలుసుకొని షైన్ యాజమాన్యం, అధ్యాపక బందం అక్కడికక్కడే వాళ్ళ, వాళ్ళ మొబైల్స్‌లో అబ్లాడ్ యాప్ చేసుకొని లాగిన్ అయ్యి మీడియాకి చూపించడం విశేషం అబ్లాడ్ యాప్ గురించి తెలుసుకున్న షైన్ యావత్తు కుటుంబండౌన్‌లోడ్ అబ్లాడ్ యాప్ అని నినాదాలు చేస్తూ సేవ్ లైవ్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

వరంగల్ ను క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతా

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడలకు సమిచిత స్థానం కల్పిస్తున్నారని వరంగల్ ను క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ రెజ్లింగ్ చాంపియన్షిప్ అండర్ 17 బాల బాలికల క్రీడా ఎంపిక పోటీలకు ప్రభుత్వ చీఫ్ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి క్రీడలకు ప్రముఖ ప్రముఖ ప్రాధాన్యతని ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఆటలతోపాటు చదువుల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. హన్మకొండ నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్ గా హెల్త్ హబ్ గా స్పిరిచువల్ హబ్ గా మారిందని స్పోర్ట్స్ హబ్ గా చేసేందుకు కషి చేస్తామని అన్నారు. హనుమకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో మౌలిక వసతులను ఇప్పటికే పెంచామని తెలిపారు. క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.అనంతరం రెజ్లింగ్ ఆటను ప్రారంభించి ఆటను వీక్షిస్తూ ఆటగాళ్లను ఉత్తేజపరిచారు..ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, డి ఎస్ డి ఓ అశోక్ కుమార్, సారంగపాణి మరియు తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి రామారం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హసన్‌పర్తికి చెందిన సాయిని రామ రాజు కుమారుడు బంటి అలియాస్ సత్విక్ తీవ్ర గాయాల య్యాయి. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రానికి చెందిన సాయిని సాత్విక్ శుక్రవారం తన ద్విచక్రవాహనంపై హనుమకొండ నుంచి హసన్‌పర్తికి వస్తుండగా మార్గమధ్యలో రామారం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఎదురుగా ఉన్న లారీని ఢీకొట్టడంతో సాత్విక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నగరంలోని అజారా అసుపత్రికి తరలించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కేయూ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులైన రైతులు పంట రుణాలు పొందాలి

పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు

నవతెలంగాణ-దామెర

పెద్దాపురం పిఎసిఎస్ పరిధిలోని దామెర ఆత్మకూరు మండలాల రైతులు పంట రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ బోలు రాజు కోరారు .శుక్రవారం పిఎసిఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో పిఎసిఎస్ ద్వారా లక్షలోపు రుణాలు పొందిన రైతుల కు ప్రభుత్వము రుణమాఫీ చేసిందన్నారు. అలాగే పిఎసిఎస్ ద్వారా రైతులకు సబ్సిడీ యూరియాను ఇప్పటికే అందజేస్తున్నామని తెలిపారు. పంటలను పండించేందుకుగాను మరోసారి రైతులకు పంట రుణాలను ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిల సహకారంతో రైతులకు పంట రుణాలను ఇస్తున్నామని అన్నారు. పంట రుణాలు పొందగోరే రైతులు ఊరుగొండలోని పిఎసిఎస్ కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు జిరాక్సులను అందజేయాలని అర్హులైన ప్రతి రైతుకు పంట రుణాలను ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ షాక్ తో దూడ మత్యువాత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని రాజుపల్లి గ్రామా నికి చెందిన మల్యాల ప్రసాదరావు కు చెందిన పాడిగేదే, దూడ మేత వేసుకుంటూ వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద ఎర్త్ వైర్ కు తాకడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురికాగా దూడ అక్కడికక్కడే మత్యువాత చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం.... రోజువారీ గానే ఉదయం పాడి గేదె, దూడను బర్రెల మందలోకి ప్రసాదరావు పంపించారు. అవి మందలో నుండి తప్పిపోయి ప్రసాదరావు ఇంటి వెనకాల ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద మేత వేసుకుంటూ వెళ్లి ఎర్త్ వైర్ కు తాకడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాయి. అవి కొట్టుకుంటుండడంతో హుటా హుటిన లైన్మెన్ సంపత్ కు సమాచారం అందించగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పాడి గేదె బతికి బయటపడగా, దూడ అక్కడికక్కడే మత్యువాత పడింది. దూడ మరణంతో పదివేల నష్టం వాటిల్లిందని, విద్యుత్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు ప్రసాదరావు తెలిపారు.

నిరుపేదల ఆరోగ్యానికి సీఎం కేసీఆర్ అండ

సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసీఆర్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 5వ డివిజన్ కి చెందిన పెండ్లి రమేష్ గారికి సియం సహయ నిధి చెక్ ను ఇంటికి వెళ్ళి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నిరుపేదల ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సియం సహయ నిధి ద్వారా ఆనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు.ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామన్నారు. ఈరోజు 1,50,000/- రూపాయల విలువ గల చెక్కును పెండ్లి రమేష్ ఇంటింకి వెళ్లి అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి 5 చెక్కులు తీసుకుని రాలేదని ఇప్పుడు కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో డివిజన్ కి కొన్ని వందల చెక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.తమ ఆరోగ్య,ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని సీఎం కేసీఆర్ సహాయంతో సీఎం సహాయ నిధి నుండి సహాయం అందించమే కాకుండా తమ ఇంటికి వచ్చి చెక్కును అందించినందుకు చీఫ్ విప్ వినయ్ భాస్కర్ రమేష్ గారి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-కాజీపేట



మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పావలా వడ్డీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోనీ ఆర్థికంగా అభివద్ధి సాధించాలనీ బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు.గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 46 డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి గార్డెన్ నందు మడికొండలో 11 గ్రామ సమైక్య సంఘాల 19వ వార్షిక మహాసభ శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరురి రమేష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు పావలా వడ్డీకే కోట్లాది రూపాయల రుణాలను బ్యాంకుల ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తే గ్రామాల్లో పేదరికం క్రమంగా తగ్గుతుందని కేసీఆర్ బలంగా నమ్ముతారని పేర్కొన్నారు. అందుకని మహిళను స్వయం ఉపాధిరంగంలో ప్రోత్సహించేందుకు గ్రామ సమైక్య సంఘాల ద్వారా పావలా వడ్డీకే రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకొని కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను కుటుంబ అవసరాలకు కాకుండా ఆర్థిక ప్రగతికి ఉపయోగించుకోవాలన్నారు. స్వయం ఉపాధి కోసం వెచ్చిస్తే ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు.అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి రంగంలో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఇప్పటికే బ్యుటీషియన్ కోర్సులో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన మహిళలకు ఉచితంగా శిక్షణ ఇప్పించమన్నరు. బీఆర్ఎస్ పరిపాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని, వీవోఏల గౌరవ వేతనాలను పెంచి మహిళలపై తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని చెప్పారు. కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, రైతుబంధు సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎల్లావుల లలిత యాదవ్, స్థానిక కార్పొరేటర్లు మునిగాల సరోజన కరుణాకర్, ఆవాల రాధిక నరోత్తం రెడ్డి , డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, బోల్లికొండ వినోద్ కుమార్,మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, మెప్మా అధికారులు టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ కుమార్, టౌన్ మెషిన్ కోఆర్డినేటర్ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాసులు, శ్రీలత, జీవన్ జ్యోతి పట్టణ సమైక్య ఆర్పి విమల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా పార్క్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ



వంట కార్మికులు కటిక దారిద్రంతో జీవిస్తున్నా కూడా సకాలంలో బిల్లులు రాక వేతనాలు పెంచక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్ముల రామ్మూర్తి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసి జిల్లా సమితి ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా గడ్డం లలిత అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించుటకు హాజరు శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ను ప్రారంభించి 22 సంవత్సరాలు గడుస్తున్నా కనీస వేతన చట్టం అమలు నోచుకోవడం లేదన్నారు.కేవలం ఒక వెయ్యి రూపాయలు మాత్రమే గౌరవ వేతనం ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక బియ్యం మాత్రమే సరఫరా చేసి. కూరగాయలు గ్యాస్ వంట పాత్రలు నూనెలు వంటకు సంబంధించిన అన్ని వస్తువులను సమకూర్చుకొని వంట చేయడం వల్ల ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ఐదు రూపాయల యాభై పైసలు.. హై స్కూల్ విద్యార్థికి ఎనిమిది రూపాయల పైన ఇవ్వడం వల్ల టిఫిన్ భోజనం చేయాలంటే బయట 40 రూపాయలకు టిఫిన్, భోజనానికి వంద రూపాయలు చెల్లించి తింటున్నారు కానీ తమకు చాలీచాలని డబ్బులు ఇస్తూ నెలలు దాటినా కూడా డబ్బులు చెల్లించక అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. వంట పాత్రలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, నిత్యవసరవాసులు ధరలు పెరిగినందున విద్యార్థులకు ప్రతి విద్యార్థికి 25 రూపాయల చొప్పున చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, అనేక డిమాండ్స్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల సమ్మె చేయాల్సి వస్తుందని ధర్మల రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కార్మికులను పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టేపాక రవి, బొంకూర్ ఐలయ్య, ఇందిర, వైనాల విజయ, లేక విజయ, బాసెట్టి అనిత,జనగాని లక్ష్మీ, పుష్ప ఎండి మస్తాన్ బి తోకల రామా తదితరులు తోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు

ముల్కనూర్ సొసైటీ రైతులకు రూ. 3 కోట్ల 30 లక్షల బోనస్

అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ రైతులకు రానున్న దసరా కానుకగా మూడు కోట్ల 30 లక్షల బోనస్ అందించనున్నట్లు సొసైటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు సొసైటీ కాటన్ జిన్నింగ్ మిల్ ఆవరణలో 67వ వార్షిక మహాసభ శుక్రవారం జరిగింది సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతుల సంక్షేమం దష్ట్యా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. రైతుల ద్వారా కొనుగోలు రెండు లక్షల పది క్వింటాళ్ల వరి ధాన్యానికి క్వింటాకు 125 చొప్పున బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు పత్తి 17వేల క్వింటాలకు క్వింటాకు 350 చొప్పున బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు పంట అప్పు మాఫీ ద్వారా 127 మంది సభ్యులకు ఒక లక్ష ఇరవై ఐదు వేల చొప్పున 87 లక్షల రూపాయలు అందించినట్లు తెలిపారు ఉన్నత విద్య చదువుతున్న సభ్యుల పిల్లల స్కాలర్షిప్ ల కోసం 91 మందికి 11 లక్షల 50 వేల రూపాయలు అందించినట్లు వెల్లడించారు వద్ధాప్య పింఛన్లు 600 చొప్పున 619 మంది సభ్యులకు 42 లక్షలు సొసైటీ ద్వారా అందించినట్లు పేర్కొన్నారు 320 మంది సభ్యులకు కళ్ళ ఆపరేషన్ కోసం 15 లక్షల రూపాయలు చెల్లించామని అన్నారు సభ్యుల వాటాదనం డివిడెంట్ 15 శాతం ద్వారా రెండు కోట్ల 62 లక్షలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 10 కోట్ల 50 లక్షల నగదు అందించడం జరిగిందన్నారు. నికర లాభం ఏడు కోట్లు వచ్చిందన్నారు రైతుల సంక్షేమం దష్ట్యా మరిన్ని సేవలు ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మారుపాటి రామ్ రెడ్డి లోన్స్ మేనేజర్ గొల్లపల్లి రాజమౌళి డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలి

19వ రోజుకి చేరిన కేయూ రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-కేయూ క్యాంపస్



యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి వివిధ విశ్వవిద్యాలయలో పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. గత 140 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్నా కాని ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు ఈదీక్షలో రాజేష్ రెడ్డి, రాజన్ బాబులి కూర్చున్నారు ఈ కార్యక్రమంలో ఆర్డి ప్రసాద్, , డాక్టర్ వీణ, , శశిధర్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ ఉషా కిరణ్ మై, డాక్టర్ రవి కుమార్,, డాక్టర్ విజయ్ కుమార్, లక్ష్మీ, స్వప్న, ప్రసన్న రాణి, అమరేందర్, శివప్రసాద్, కుమార్, సునీత, సుజాత, కిరణ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సంగీత్ కుమార్, రేఖ, మంజుల, డాక్టర్ కవిత, డాక్టర్ చంద్రశేఖర్, చీకటి శ్రీనివాస్ మధుకర్ రావు సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని ముత్తారం గ్రామంలో లక్ష్విన్ స్వచ్ఛంద సంస్థతో నిర్మించిన పాఠశాల భవనాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ శుక్రవారం ప్రారంభిం చారు లక్ష్విన్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ 50 లక్షల నిధులతో పాఠశాల భవనాన్ని నిర్మించి ఇవ్వడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్విన్ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాడ రమేష్ రెడ్డి సర్పంచ్ రేణిగుంట్ల శాంతి కుమార్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి డి ఆర్ డి ఓ శ్రీనివాస కుమార్ ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ

నగరంలో పెరుగుతున్న జనాభా కు తగ్గట్టుగా ప్రజలు ట్రాఫిక్ నియ మాలు పాటించాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా హనుమకొండ చౌరస్తా మరియు బస్టాండ్ జంక్షన్ లో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తో కలిసి పార్కింగ్ ప్రాంతాలను,రోడ్డు వెడల్పు కు సంబంధించిన పనులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పరిశీలించారు.చౌరస్తాకు సంబంధించినటువంటి చిరు వ్యాపారులతో మరియు ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ అధికారులతోని కలిసి పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి,ట్రాఫిక్ లో రెగ్యులరైజ్ చేసినట్లయితే చిరు వ్యాపారులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు.ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. వినాయక నిమజ్జనం తర్వాత అభివద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి ఆనంద్ బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్..

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ- పరకాల

సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ గా నిలుస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అంద చేసే కార్యక్రమాన్ని స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల అభివద్ధి కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదల అభివద్ధికి కషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను ఓటుహడిగే హక్కు ఉందని అన్నారు. ప్రతిపక్షాలు చేసే రాద్ధాంతాలు, అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు .అనంతరం నియోజకవర్గంలోని నడికూడా మండలం 266, పరకాల మండలం 33 3,పట్టణానికి 362 మందికి గహలక్ష్మి లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చే గహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మహేందర్ జీ ,స్థానిక ప్రజా ప్రతినిధులు ,అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నడికుడ : బీఆర్ఎస్ పేదల ప్రభుత్వమని, నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ, 10మంది లబ్ధిదారులకు 6 లక్షల 20 వేల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారీ నివాసంతో పాటు పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడికి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి కంటికి రెప్పల కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురుశెట్టి చంద్రమౌళి, జడ్పిటిసి సుమలత కరుణాకర్, గ్రామ సర్పంచులు పాలకుర్తి సదానందం, బొట్ల సంధ్యా రవి, రావుల సరిత రాజిరెడ్డి, చిల్ల రైతుబంధు కోఆర్డినేటర్ బిక్షపతి, రైతు మండల కోఆర్డినేటర్ వెంకన్న, నాయకులు నాగిరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు పేరుతో కొత్త నాటకం..

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ



తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిసిలను నమ్మించి దగా చేసిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు హెచ్చరించారు. పార్లమెంటులో పూర్తి మెజారిటీ ఉండికూడా బిసినని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో తీరని అన్యాయమే జరిగిందన్నారు. ఆధిపత్య కులాలకు బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తుదేశసంపదను వారికి ధారా దత్తం చేస్తూ ప్రజలపై పెనుభారాలను మోపుతున్నారన్నారు.రాబోయే ఎన్నికలలో అమలు పరచకుండా 2027 తర్వాత అమలు చేస్తామని చెప్పడం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా మోడీ బిసి వ్యతిరేక విధానాన్ని విడనాడి మహిళా రిజర్వేషన్లలో బిసిల వాటా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని,చట్టసభలలో బిసిలకు50శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు .రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం బీసీలంతా దండు కట్టి సమరశంఖం పూరించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : బెలిదే వెంకన్న



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో కురుమ సంఘం యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో జరుగుతున్న గణపతి పూజ ఉత్సవాల్లో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, మాతంగి దేవయ్య, ఈఓ సత్యం, వార్డు సభ్యులు సుజాత, అమరాజు ఐలయ్య, గుంటి రాజయ్య, సాయి, చెట్కూరి రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు

మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ప్రతీ రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్ తెలిపారు. చిల్పూర్ మండలం శ్రీపతి పల్లి, కొండాపూర్, లింగంపల్లి, వెంకటాద్రిపేట, చిల్పూర్ గ్రామాలలో సర్పంచులు కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్ రెడ్డి, లోడెం రజిత రవీందర్, ఎదునూరి రవీందర్, కందుల రఘుపతి, ఉడ్డేమారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి, బ్యాంక్ అధికారులు సంయుక్తంగా కలిసి రైతుల వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని, వారి ఖాతాల్లో రుణమాఫీ జమ అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో మహిళలకు ఆత్మ గౌరవం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో మహిళలకు ఆత్మగౌరవం దక్కిందని, ప్రతీ మహిళ ఆత్మ గౌరవంతోనే జీవిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్‌లో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధిని సాధించినప్పుడే సమాజంలో మహిళలకు సార్థకత ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళను ఆర్థిక శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే సీఎం కేసీఆర్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఉచిత కుట్టు శిక్షణలో ప్రతిభను కనబరిచిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు మహిళల అభ్యున్నతికి 102 వాహనాలను ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచాడన్నారు. గత కాంగ్రెస్ పాలకులు మహిళా సంక్షేమాన్ని విస్మరించారని, అమలు చేయని హామీలతో ప్రజల్లోకి వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రకటించిన హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో 21 ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నేర్పించామని తెలిపారు. ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ స్వయం ఉపాధిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్ పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవరావు ముస్కు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి...

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మార్సీలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు సీఎం కేసీఆర్ పెన్షన్లను పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్‌లతో పాటు మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి నాయకులు పెంటయ్య రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

నవతెలంగాణ-జనగామ

పెండింగ్‌లో ఉన్న రూ. 5177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో ధర్మం బిక్షం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 5,177 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్ పెంచాలని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తయిన విద్యార్థులకు స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుందన్నారు. తక్షణమే విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు సందీప్, జిల్లా నాయకులు పొదల లవకుమార్, యాకన్న, వంశీ, అభి, రాకేష్, ఇర్ఫాన్, రజిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆదాయం రూ.4.51 లక్షలు

గత ఏడాది కంటే రూ.2.48 లక్షలు రెట్టింపు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో 2023-2024 సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకోను హక్కు బహిరంగ వేలం ద్వారా రూ.4,51లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శుక్రవారం దేవస్థానం కళ్యాణ మండపంలో తలనీలాలు పోగు చేసుకోను హక్కు, కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి) బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాలకుర్తి గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు రూ.4,51లక్షల హెచ్చు పాట పాడి కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది కొబ్బరి చిప్పలు పోగు ద్వారా రూ.2,03,000 ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది అధనంగా రూ.2,48,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. కొబ్బరికాయలు పూజ ద్రవ్యములు అమ్ముకొను హక్కుకు నిర్వహించిన బహిరంగ వేలంలో సరైన వేలం రాకపోవడంతో,తలనీలాలు పోగు చేసుకొను హక్కుకు ఎవరు షెడ్యూలు కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్, గ్రామ సర్పంచ్ వీరమానే ని యాకాంతారావు, ధర్మకర్తలు, అర్చకులు, పాటదారులు, ఆలయ, పోలీసు, సిబ్బంది పాల్గొన్నారు.

నష్కల్ రైతుల సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు

'నవతెలంగాణ'కు వార్తకు స్పందన

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

అదనపు కలెక్టర్ సుహాసిని



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలోని ఆకేరు వాగుగుండా నిత్యం వరదనీరు ఎప్పటికీ ప్రవహిస్తూనే ఉంటుంది. దీంతో సమీపంలోని పంట పొలాలకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే. గతంలో ఎన్నో మార్లు ప్రజా ప్రతినిధులకు మొఱ్ఱపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని, నష్కల్ రైతుల గోడు పట్టించుకునేదెవరు...? **'నవతెలంగాణ'** దినపత్రికలో ప్రచురితమైన కథనం మేరకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ సుహాసిని, అధికార యంత్రాంగం స్పందించింది. గ్రామ రైతులు, మండల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చాలాసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని, ఆకకేరు వాగు దాటాలంటేనే జంకుతున్నామని, గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు ఎవ్వరూ పట్టించుకోలేదని, వ్యవసాయ భూముల దగ్గరికి వెళ్ళాలని అనుకుంటే, మనిషి మునిగేటంతా నీటిలో నుండి పొలాలకు వెళుతూ అష్టకష్టాలు పడుతున్నామని, పలుమార్లు కొందరూ రైతులు ద్విచక్ర వాహనాలు, గేదెలు ఈ వాగు ప్రవాహానికి నష్టపోయారని అదనపు కలెక్టర్‌కు వివరించారు. అంతేగాకుండా సర్వేనంబరు 143లో మైనింగ్ తీసిన భూములపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు గంటె ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జి గుంజ రఘుపతి తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని త్వరలోనే రైతుల సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగంటి మని, అనిల్, యావగొని శ్రీను, రాకేష్, సాయి, శ్రీనివాస్, గాదె పుల్లయ్య కోమల, నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కాంగ్రెస్ గ్రామ పార్టీ నియామకం

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని అక్యతండ గ్రామపంచాయతీలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో నూతన గ్రామ పార్టీ నియామకం చేపట్టడం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులుగా గూగులోతు చంద్ర నాయక్, ఉపాధ్యక్షులుగా బిక్షపతి ప్రధాన కార్యదర్శిగా శంకర నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులుగా భూక్య బాబు నాయక్, మహిళా అధ్యక్షురాలుగా పద్మ, ఎస్టీసెల్ అధ్యక్షులు సోమన్న, యూత్ అధ్యక్షులు యకేష నాయక్‌తో పాటు మరి కొంతమందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జిలు ప్రసాద్ రెడ్డి, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు సోమ నరసయ్య, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరలను తరిమి కొట్టడమే బిఎస్పీ లక్ష్యం : నిర్మల రత్నం

నవతెలంగాణ-కొడకండ్ల

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలువందులను తరిమి కొట్టడమే బీఎస్పి సంకల్పం అని జనగామ జిల్లా ఇన్చార్జి నిర్మల రత్నం అన్నారు. మండల కేంద్రంలో బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి సింగారం రవీందర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ 70 ఏళ్ల పాలనలో వెలమ రెడ్డి దొరలు రాజ్యమేలుతూ నిరుపేద బతుకులను బుగ్గిపాలు చేస్తున్నారని వెలమారెడ్డి ధరలను రాళ్లతోలి బహుజనుల రాజ్యం రావాలి అన్నదే బీఎస్పీ సంకల్పం అన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌చంద్, జేరిపోతుల కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



గణపతి ఉత్సవాలకు ఎంపీపీ విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులు భాగంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కబడ్డీ అసోసియేషన్ గౌరవ జిల్లా అధ్యక్షులు చిట్ల ఉపేందర్ రెడ్డి శుక్రవారం 10016 రూపాయల విరాళం ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. నెల్లుట్ల గ్రామానికి చెందిన వంగ పావని చంద్రం కుమారుడు వంగ సందీప్ జన్మదినం సందర్భంగా క్రాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి గురువారం రాత్రి చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు స్వయంగా వడ్డించి, భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కౌశిక్, వెంకటేష్, యాకయ్య, యాదగిరి, శ్రవణ్, కోయ్యడ రాంచందర్, లింగం, చిన్న సోమ్మయ్య, రామలింగం, కోయ్యడ యాకుబ్, అనిల్, కార్తీక్, సాగర్, కృష్ణ, రాజు, శ్రీను, శ్రీనివాస్, క్రాంతి యూత్ సభ్యులు, భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలిన గీతా కార్మికులు

నవతెలంగాణ-నర్మెట్ట



కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో చేపట్టిన మహాధర్నాకు సంఘీభావంగా నర్మెట్ట మండలం మచ్చుపహడ్ గ్రామం నుండి శుక్రవరం గీత కార్మికులు తరలి వెళ్లారు గీత కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను తొందరగా నెరవేర్చాలని ఉద్దేశంతోనే కల్లుగీత కార్మిక సంఘం చేపట్టిన మహాధర్నా కు సంఘీభావం తెలపడానికి వెళ్లడం జరిగింది. గతంలో ఇచ్చిన హామీలు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు, తాటి చెట్లు ఎక్కడానికి యంత్రాలను తొందరగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహాధర్నాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గుండెటి రాజశేఖర్ గౌడ్, బైరగొని కిష్టయ్య గౌడ్, గొల్లపెల్లి, అంజయ్య గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, పుదరి సతీష్ గౌడ్, నాగపూరి రాజు గౌడ్, పులి రాజు గౌడ్, మల్కాపురం శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు గుండెటి రాంచందర్ గౌడ్, గొల్లపెల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షా శిబిరం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో హన్మకొండ శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ మార్కస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాన్ని చిట్ల ఉపేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత కంటీ శిబిరాన్ని ఏర్పాటు చేసిన మార్కస్ కౌన్సిల్ వారికి, అత్యాధునిక కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కోరారు.కంటిశిబిరాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించు కోవాలన్నారు.

ఉపాధిహామీపై సామాజిక నివేధిక

నవతెలంగాణ-నర్మెట్ట



ఉపాధి హామీపై సామాజిక తనిఖీ నివేదికను గురువారం నర్మెట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ గోవర్ధన్ అధ్యక్షతన 14వ సామాజిక తనిఖీ ప్రజా నివేధిక 17 గ్రామ పంచాయితీల మొత్తం 58,081,809 రూపాయల పైన ఆడిట్ చేశారు. డిఆర్డిఓ రాంరెడ్డికి ఏడివో నాగేశ్వరరావు, డివీఓ సంధ్య, ప్రొసీడింగ్ ఆఫీసర్ డీఆర్డీవో అంభుడ్స్ మెన్ రాజు అందజేశారు. జెడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ ఎంపిటిసిలు, ఎంపీడీవో ఖాజా మోహన్ రెడ్డి, ఎంపీఓ అరవింద, ఏపీవో రమాదేవి, కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన గొరిగె కృష్ణ కురుమ (జలావీరుడు) గురువారం రాత్రి అనారోగ్య కారణంగా మరణించారు. వేసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి నివాళులర్పించి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో పాటు గ్రామ రైతు సమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, కుల పెద్దలు పాల్గొన్నారు.

కంకర రోడ్డును వెంటనే తొలగించాలి

మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి



నవతెలంగాణ-జనగామ

జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి సమీపంలో ఉన్న నెల్లుట్ల పెద్ద చెరువు శిఖం భూమిని కాజేయడానికి రియల్ ఎస్టేట్స్ వేసిన కంకర రోడ్డును వెంటనే తొలగించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో మంగళంపల్లి జనార్దన్ అధ్యక్షతన జరిగిన సీపీఐ జనగామ పట్టణ కమిటీ సమావేశంలో రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నెల్లుట్ల పెద్ద చెరువు శిఖం సంబంధించిన 150 ఎకరాలు హైకోర్టు విచారణలో ఉందని, రియాల్టర్లు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. కొందరు రియల్ ఎస్టేట్లు సూర్యాపేట రోడ్డు నుండి ఫంక్షన్ హాల్ వరకు కంకర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. వెంటనే రోడ్డును తొలగించాలని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోకి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకొని రోడ్డును పూర్తిగా తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ భూమి కోర్టు కేసులో ఉన్నందున ఏలాంటి పర్మిషన్లు ఇవ్వకూడదని జిల్లా డిపిఓ, ఆర్డీవో ఏలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తరాలు రాసి ఆయా కార్యాలయాలకు పంపించారని గుర్తు చేశారు. ఈ విషయమై హైకోర్టులో సీపీఐ రాష్ట్ర పార్టీ కూడా కేసు వేయడం జరిగిందని వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం పార్టీ వద్ద ఉన్నదని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు దయచేసి పేదలకు దక్కవలసిన 150 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేయడానికి రోడ్లు వేయడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే చేయాలని,రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ చేసిన పనిని కప్పిపుచ్చుకోవడానికి అధికార పార్టీ నాయకుల పేర్లు జిల్లాస్థాయి అధికారుల పేర్లు వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. సర్వే నంబర్లు 153,188, 189, 191, 193, 194, 198, 199, 200, 201, 202, 205, 207, 208, 209, 210, 211, 212/2 నంబర్లు కోర్టు కేసులో ఉన్నందున ఎవరు ఈ నెంబర్లలో భూములు కొనుగోలు చేసి నష్టపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు చామకూర యాకూబ్, పట్టణ నాయకులు మోటి శ్రీశైలం, పుప్పాల ఐలయ్య, కొంపెల్లి ఎల్లయ్య, గూగుల్ సఖి, గోలనుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్రిక్తతగా మారిన ఎమ్మార్పీఎస్ ఆందోళన



నవతెలంగాణ-జనగామ

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం జనగామ కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టరేట్ మెయిన్ గేట్ ఎదుట నిరసనకు దిగారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకులారా ఖబర్దార్ అంటూ ఎమ్మార్పీఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదించారు. నిరసన ఆందోళన చేపడుతూనే ఎమ్మార్పీఎస్ శ్రేణులు కలెక్టరేట్ ప్రధాన గేటు నుండి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు ఎమ్మార్పీఎస్ నాయకులు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇది కాస్త ఉద్రిక్తతకు దారితీసింది. పరిస్థితిని అంచనా వేసిన పోలీసులు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద ముందుగానే ముళ్ల కంచ వేశారు. ముళ్లకంచెను దాటి ఆందోళనకారులు కలెక్టరేట్ లోపలికి ప్రయత్నించగా పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలించే ప్రయత్నం చేశారు. దీంతో ఆందోళనకారులు ప్రతిఘటించారు. పోలీసు వాహనంలోకి కార్యకర్తలను ఎక్కించాక వారు బయటికి వచ్చే ప్రయత్నం చేస్తుండడంతో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి తనలాఠికి పని చెప్పారు. దీంతో ఆందోళనకారులు అతన్ని సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శాంతియుతంగా నిరసన ఆందోళన చేపడుతున్న తమపై లాటి ఉపయోగించడం ప్రజాస్వామ్యం అని ఎమ్మార్పీఎస్ శ్రేణులు అని తీవ్రంగా ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే వంద రోజులలోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. వర్గీకరణ చేయకపోతే మాదిగల ఆగ్రహానికి బిజెపి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ మల్లేష్, రాగళ్ల ఉపేందర్, బొట్ల మహేష్, ఎడవల్లి సోమశేఖర్, పారుపల్లి యాదగిరి, భాస్కర్, గువ్వల రవి, గద్దల కిషోర్, మాదిగ, కొడదేటి కుమార్ మాదిగ, దర్శనాల రవి మాదిగ, విహెచ్‌పీయస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ మాదిగ అల్వాల నర్సింగరావు మాదిగ, సందేన రవీందర్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, నలిమెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలు అంటే అంత చులకనా..?

నాలుగేళ్లు ఇదే తంతు...

బిల్లుల కోసం అధికారులపై సర్పంచ్‌లు గరం

హక్కుల కోసం ఎంపీటీసీల నిలదీత

వాడి వేడిగా మండల సర్వేసభ సమావేశం



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎంపీటీసీలు అంటే అధికారులకు అంత చులకనా..? అసలు గౌరవమే లేదా..? సిరిపురం గ్రామ పంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షన్‌లో రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు వస్తే కనీసం ఎంపీటీసీకి చెప్పాల్సింది లేదా..? ఫోటో కాల్ అంటే ఇదేనా..? అంటూ సిరిపురం మాణిక్యపురం ఎంపీటీసీ సభ్యురాలు బర్ల మాధవి కుమార్ మండల సభలు తీవ్రహగ్రహాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వే సభ్య సమావేశం జరిగింది. గ్రామాలలో మండల స్థాయి జిల్లా రాష్ట్ర స్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపిటిసిలకు అసలు గౌరవించడం లేదని గత నాలుగేళ్లుగా ఇదే తంతు కొనసాగుతుందని ఎంపీపీ జయశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిటిసి సభ్యులు తమ హక్కుల కోసం అధికారులను నిలదీశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా సిరిపురం గ్రామంలో జోరు వానలు పడుతున్నప్పటికీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు కృషి చేశామని అవార్డు వస్తే మాత్రం కనీసం సమాచారం లేదని రాష్ట్రస్థాయిలో లేదు జిల్లా స్థాయిలో కూడా లేదని అసలు ఎంపీటీసీలు ఉన్నట్లా..? లేనట్లా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమం అధికారులు ఆగమేఘాల మీద పనులు పూర్తి చేయాలని సర్పంచ్‌ల పై ఒత్తిడి చేస్తే లక్షల రూపాయలు ఖర్చు చేసి పనులు పూర్తిచేస్తే అధికారులు వేయ్యి లలో బిల్లు ఇస్తున్నారని సర్పంచ్‌లు విజయమనోహర్, శ్రీధర్, కృష్ణ, సుగుణ, సత్యనారాయణ, దేవేంద్రలు అధికారులను నిలదీశారు. మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంకు వెళ్లే దారిలో అడ్డంగా రోడ్డుపై గోడ నిర్మించారని రెండు సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రం మూతపడిందని సర్పంచ్ విజయమనోహర్ ప్రశ్నించారు. సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ ఆసెంటర్‌ను వేరే చోటుకు మార్చామని తెలిపారు. ఈ విషయంపై ఎంపీపీ మాట్లాడుతూ సంబంధిత వ్యక్తిని పిలిపించి సమస్యను పరిష్కారాని తెలిపారు. మండల కేంద్రంలో వీధి దీపాలకు అమర్చిన కంట్రోల్ బ్రేకర్లు ఫెయిల్ అయి వీధి దీపాలతో ఇబ్బంది పడుతున్నామని సర్పంచులు ఆరోపించారు. విద్యుత్ శంకరయ్య మాట్లాడుతూ మిడిల్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వీధిలైట్లకు సంబంధించిన సమస్యను ప్రైవేటు ఏజెన్సీకి సంబంధించిందని ఆ సమస్య పరిష్కారానికి ఏజెన్సీతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సర్పంచులు తమకు సంబంధించిన బిల్లుల కోసం వినతి పత్రాన్ని సమర్పించారు స్వచ్ఛ సర్వేక్షణలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న సిరిపురం సర్పంచ్ మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్లను మండల పరిషత్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తహసీల్దారు వినయలత, ఎంపీడీవో సురేందర్ నాయక్, ఎంపీఓ మల్లికార్జున్, ఏపీఎం శంకరయ్య ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన గౌడ కార్మికులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కల్లు గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగిన మహాధర్నాకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి గీతా కార్మికులు మండల అధ్యక్షుడు మాచర్ల రఘు రాములు ఆధ్వర్యంలో శుక్రవారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమణ, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపీ, గౌడ సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సంధి కుదిర్చిన మంత్రి కేటీఆర్

ఇద్దరి మధ్య వివాదం ముగిసినట్లేనా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేసీఆర్‌ను శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి, ప్రస్తుత ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగుర వేసేందుకు సమన్వయంతో పని చేయాలని కేటీఆర్ ఇరువురికి సూచించినట్లు సమాచారం. వీరివెంట రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు



జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం పాపయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జాబు మేళ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి మాట్లాడారు. 25న రామ ఉపేందర్ గార్డెన్ తొర్రూర్‌లో ఉదయం 10 గంటలకు 18-35 సంవత్సరాల వయసు గల యువతి, యువకులు హాజరు కావాలని కోరారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్ కేర్, సెక్యూరిటీ, ఆటోమొబైల్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, ఫార్మా తదితర రంగాలలో వరంగల్, హైదరాబాద్ నగరాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10 తరగతి, పీజీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఏఎన్ఎం, జీఎన్ఎం, బిఎస్ నర్సింగ్, బీఫామ్, ఎం ఫామ్, డి ఫామ్, విద్యా అర్హతల గలవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీరాములు, సీఏ శ్రీనివాస్ ఉన్నారు.

మట్టివాడలో చాప పిల్లల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి రాయితీతో అందజేస్తున్న చాప పిల్లల పంపిణీని జెడ్పి కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం అందజేశారు. మట్టేవాడ, కొంగరగిద్ద, నేలవంచ, తిమ్మాపురం, ఊట్ల, శ్రీ హనుమాన్ తండా, మచ్చర్లతో కలిపి 21 ఊర చెరువులు, కుంటలలో చేప పిల్లల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ సొసైటీ కమిటీలు జాగ్రత్తగా చెరువులు కాపాడుకొని చేప పిల్లలను పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఈసం సంధ్య సూర్యనారాయణ, సపవట్ రాజు, జ్యోతి ఉమ్లా, మాజీ ఎంపీపీ రేగ వేంకటేశ్వర్లు, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం పాషా, మత్స్య పరిశ్రమ శాఖ ఫీల్డ్ ఆఫీసర్ వేణు,బిజ్జ నరసయ్య, మేకల నర్సయ్య, ఈసం భరత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాషిపాక నవీన్ కుమార్, పునెం సుధాకర్, రేగ సురేందర్, సంగెపు యకయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బుడగ జంగాల సంక్షేమానికి పెద్దపీట, రజక సంక్షేమ భవన నిర్మాణం

తొర్రూరులో త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తొర్రూరులో రూ.2 కోట్లతో నిర్మించనున్న ఆధునిక దోభీ ఘాట్‌ల నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే తొర్రూరులో బుడిగ జంగాల సంక్షేమ భవనానికి శంకుస్థాపన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. శంకుస్థాపనకు వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొర్రూరు పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన బుడగజంగాలు, స్వయంగా బైక్ నడిపి బుడగ జంగాల యువకులను ఉత్తేజపరిచిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బైక్ ర్యాలీ, ఎద్దుల బండి పై మంత్రిని ఊరేగించారు. తొర్రూరులో బుడగజంగాలకు ఎకరంస్థలంలో సంక్షేమభవన్ నిర్మాణానికి, రెండు కోట్లతో ఆధునిక దోబిఘాట్లకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని, సీఎం కేసీఆర్ అన్ని కులాలను, వర్గాల ప్రజలను సమంగా చూస్తున్నారని, అడుగంటిపోయిన కులవృత్తులకు సీఎం కెసిఆర్ పునర్జీవం పోశారని, ఆయా కులాలు వృత్తుల వారీగా వారి ప్రాధాన్యతలను పట్టి వారిని ప్రోత్సహిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని గతంలో కనీ విని ఎరగని రీతిలో అభివృద్ధి చేశానని, రజక సంక్షేమ భవనాన్ని కూడా త్వరలోనే నిర్మిస్తానని, తొర్రూరు పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని, చాకలి సామాజిక వర్గం వారు ఎంతో ఓపిక ఉన్న తెలివైన వారని తెలిపారు.ఎంతో ఆదర్శవంతమైన జీవనం గడిపే బుడిగ జంగాల సమాజం కోసం ఈ రోజు ఎకరం స్థలంలో సామాజిక కేంద్రానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ శశాంక, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, మున్సిపల్ డిఈ నవీన్, ఏఈ రంజిత్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రజక, బుడగ జంగాల సంఘాల సామాజిక వర్గాల ప్రముఖులు, బాధ్యులు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





పశుమిత్రలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన వ్యవసాయ రంగంలోని పాడి పరిశ్రమ బాగోగులు చూసే పశుమిత్రలకు వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని పశుమిత్రలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వమే స్వయం సహాయక సంఘాలలో చురుకైన మహిళలను ఎంపిక చేసి, ఏఐ ట్రైనింగ్ ఇచ్చి పశు మిత్రులుగా నియమించారని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి వేతనం లేకుండా పశుపోషకులకు పశుసంవర్ధ శాఖకు మధ్య వారధిగా పనిచేస్తూ పశువులకు వైద్య సేవలు అందిస్తూ, పశుపోషణపై అవగాహన కల్పిస్తూ, అనేక రకాల సేవలు అందిస్తున్నారని వివరించారు. దేశ ఉత్పత్తిలో రెండవ భాగంగా ఉన్న పశుసంపదను పరిరక్షిస్తున్న పశు మిత్రలకు ఎలాంటి వేతనం ఇవ్వకపోవడం, పని భద్రత కల్పించకపోవడం దారుణమని తక్షణమే పశుమిత్రలను వర్కర్లుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫామ్, గ్లౌజులు, మెడికల్ కిట్ ఇవ్వాలని, ఏ ఐ ట్రైనింగ్ అందరికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్త రజిని, కొత్త శారద, గుగులోత్ ఝాన్సీ, అనూష, ఏలేంద్ర, అరుణ, సీత, ప్రమీల, వసంత, గౌతమి, వనజ, ఉష, హేమలత, శిరీష, అరుణ తదితరులు పాల్గొన్నారు



పాషా మూడో వర్ధంతి సభలను జయప్రదం చేయండి : మురళీ కృష్ణ

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.కె ముక్తార్ పాషా మూడో వర్ధంతి సభలను సెప్టెంబర్ 24 నుండి 30 వరకు గ్రామ గ్రామాన నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏరియా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాషా వర్ధంతి పిలుపు పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో పీడీఎస్‌యూ ఉద్యమాల ద్వారా రాజకీయ చైతన్యం పొంది అంచలంచలుగా ఎదిగిసీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులుగా, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ అనారోగ్య కారణాల రీత్యా మరణించారని, నమ్ముకున్న రాజకీయాల కోసం 40 సంవత్సరాల పాటు విప్లవమే శ్వాసగా ఆశగా జీవించాడని, ప్రతిఘటనా పోరాట వారసత్వాన్ని కొనసాగించాడన్నారు. ఖమ్మం వరంగల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతాలలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాడని, కార్మిక కర్షక, ఆదివాసీల సమస్యల పై అలుపెరుగని పోరాటం నిర్వహించాడన్నారు. 24న అల్లిగూడెంలో పాష మూడవ వర్ధంతి సందర్భంగా జరిగే సభలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని, వర్ధంతి సభలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నర్సింహా, గంగారపు బిక్షపతి, బీరెడ్డి సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

25న మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేయాలని, కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించాలని తదిత డిమాండ్లతో ఈనెల 25న మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో వేముల రజన్య అధ్యక్షతన మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2022 మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన 2000 రూపాయల అదనపు వేతనం నేటికి అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి వంట చేసి పెడుతున్నారని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న మెనుకే కేటాయించిన బడ్జెట్ సరిపోవటం లేదని కొత్త మెను అమలు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్ తో సహా చెల్లించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, కొత్త మెనూని సవరించాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నాలతో ఆగబోమని నిరవధిక సమ్మెకు దిగక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు తోట పుష్ప, రాధిక, యాకమ్మ రాణి, సుగుణమ్మ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్/తొర్రూర్

రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గౌడ సంఘం సర్పంచ్ జలగం స్వామి గౌడ్‌లు కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన కల్లుగీత కార్మికుల మహాధర్నా కార్యక్రమానికి గీత కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం సేఫ్టీమోకులను అందించాలన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వం లక్ష రుణమాఫీ అందించాలన్నారు. అదేవిధంగ వృత్తికి ఉపయోగపడే ద్విచక్ర వాహనాలతో పాటు రూ.5 వేలు పింఛన్ అందించాలని, ప్రమాద భీమతోపాటు ఎక్స్గ్రేషియా పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమితో పాటు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల యాదగిరి, చీకటి శంకర్, నరసయ్య, బండి శంకరయ్య, యాకయ్య, పెదగాని రవి, పెద్ది సతీష్, వెంకట సోములు, సంపత్, కమల్, తదితరులు పాల్గొన్నారు.

పివైఎల్ జిల్లా అధ్యక్షుడిగా కందాల రంగయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అనేక యువజన వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మహబూబాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడిగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కందాల రంగయ్య ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 20న కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్లో జరిగిన జిల్లా 8వ మహాసభలో కందాల రంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 13 మండలాల నుండి ఎంపిక చేసిన అభ్యర్థులు హాజరైన ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతినిధులకు పెద్దలకు బాధ్యులకు అభినందనలు తెలియజేస్తూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 5177 కోట్ల స్కాలర్‌షిప్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పట్ల మధు, కెలోత్ సాయి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెపట్టిన ఫీజు దీక్షను ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు ఆకుల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని సంవత్సరాల అవుతున్న విద్యా రంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం విద్యాను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో చాలా ప్రవేట్, కార్పొరేట్ కళాశాలలు స్కాలర్‌షిప్ రాకపోవడం వలన కళాశాల యాజమాన్యలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కావున అలాంటి యాజమాన్యల పై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 2018 ఎన్నికలలో మధ్యాహ్నం భోజనం అమలు చేస్తామని చెప్పి, హామీని మరిచి కాలాయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు శిథిలావస్థకు చేరాయని, నూతన భవనాలు నిర్మించడంలో విఫలమైందన్నారు. ఈ దీక్షకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ, ప్రజా సంఘాల నాయకులు కుంట ఉపేందర్, రాజమౌళి, నాగన్న మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్య ప్రకాశ్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, నాయకులు మాహేశ్వరి, సమక్క, లిఖిత, కావ్య పూజిత, శ్రవణి, తరుణ్, హేమంత్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సోమయ్య ఆశయ సాధన కోసం పోరాడుదాం

తమ్మెర విశ్వేశ్వరరావు సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సాయుధ పోరాట వీరుడు అమరజీవి కామ్రేడ్ జనగం సోమయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం పదవ వర్ధంతి సందర్భంగా సీపీఐ పార్టీ అమ్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కామ్రేడ్ బూరుగు యాదగిరి అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జనగం సోమయ్య ఏ ఆశయం కోసం ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, రజాకారుల కబంధహస్తాల నుంచి, తెలంగాణ విడిపించడం కోసం, ప్రాణాలు సైతం త్యాగం చేసిన పోరాటయోధుడు, కామ్రేడ్ జనగం సోమయ్య అని, వారికి తిండి, తిప్పలు లేకుండా ఆనాటి తెలంగాణ ప్రజల ఘోషను చూసి, ఈ పోరాటంలో కొలిపాక సాయన్న, ముదుపు రామ్ రెడ్డి, పబ్బుజు వీరభద్రం నాయకత్వంలో సాయుధ పోరాటంలో పాల్గొన్న వ్యక్తి నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ కూడా వారి ఆశయాలు అమలు కావడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా, ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తూ ధరణి పేరుతో సన్న చిన్న కారు రైతుల భూమి వారి పేరు లేకుండా ఇప్పటికీ వాళ్ళ రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. జీవో నెంబర్ 58 తో ప్రభుత్వ భూములలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే వాళ్ళకి పట్టాలి ఇవ్వకుండా జీవో59ని అమలు చేయాలని చూస్తూ లక్షల రూపాయలు పేదవాళ్ల దగ్గర నుంచి వసూలు చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాగే ఐదు సంవత్సరాల క్రితం ఇచ్చిన లక్ష రూపాయల వ్యవసాయ రుణమాఫీ అమలు, ఇంతవరకు అమలు కాకపోగా, వ్యవసాయం కోసం రైతులు బ్యాంకులకు పెట్టుబడి కోసం వెళితే పెట్టుబడికి డబ్బులు అందక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అలాగే డబుల్ బెడ్ రూములు ప్రతి గ్రామంలో ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇంతవరకు ఎక్కడా కూడా అమలు చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేయాలని, లేని పక్షంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోటగిరి సంతోష్, పార్టీ సభ్యులు వబ్బోజుఏకాంతా చారి, కోటగిరి ఏకాంతం, పంజాల సోమయ్య మాజీ సర్పంచు గూడేల్లి ఐలయ్య, పంజాల పాపయ్య బానోతు నరసింహ, అజ్మీర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



అంగన్వాడి ఉద్యోగుల సమ్మెపై రాష్ట్రప్రభుత్వం స్పందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(సీఐటీయు-ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా శుక్రవారంకు 12వ రోజుకు చేరిన సందర్భంగా సామూహిక నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఈ నిరాహార దీక్షలు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రారంభించారు. సమ్మెకు మద్దతుగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత 12రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే, సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే అంగన్వాడీ ఉద్యోగులను రేచ్చగొట్టే విధంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మె తీవ్రంగా ఉంటుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేశారు. జిల్లా మంత్రిగా ఉన్న సత్యవతి రాథోడ్ మహిళా సమస్యలను పట్టించుకోకుండా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే వారిపై కనికరం చూపకుండా ఉండడం తగదని ఆయన అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపై నిర్బంధన ప్రయోగిస్తే రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, నాయకులు బి. అజయ్, ఆకుల రాజు, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, రేశపల్లి నవీన్, కుమ్మరికుంట్ల నాగన్న చింతకుంట్ల వెంకన్న, తండా సందీప్, అంగన్వాడి యూనియన్ నాయకులు దారా స్నేహ బిందు, ఎల్లారీశ్వరి, గూగులోట్ సరోజ, స్వరూప, మంగ, లక్ష్మీనరసమ్మ, ఆండాలు, వీరలక్ష్మి, సంధ్య, శివకుమారి, పద్మ, అనురాధ, సౌమ్య ,మరియా, రజియా, మహమూద తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని గత 12 రోజులుగా నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నర్సింహులపేట జెడ్పిటిసి సభ్యురాలు భూక్య సంగీత సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ న్యాయపరమైన అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల మండల అధ్యక్షురాలు సమ్మెట లలిత, వేముల శ్రావణి, టేకుల సరిత, ఎడ్ల కవిత, చంద్రకళ, విమల తదితరులు ఉన్నారు.

గూడూరు : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరింది. సమ్మెకు మద్దతుగా మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మద్దతు తెలుపుతూ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు నునావత్ రమేష్, స్టేట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకు పాషా ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి జెడ్పీ కోఆప్షన్ సభ్యులు కాసిం మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు తిరుపతమ్మ, రఫియా, స్వరూప, పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలి

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్

నవతెలంగాణ-పెద్దవంగర

సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా 13,086 పోస్టులతో ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ మెగా డీఎస్సీ జారీచేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ శాంతియుతంగా తమకు న్యాయం చేయాలని వివిధ జిల్లాల కేంద్రాల్లోని కలెక్టరేట్‌కు మెమొరాండం ఇవ్వడానికి వెళ్ళిన డీఎస్సీ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధ్యాయ నియామకాల కోసం ఏడేళ్లుగా ఎదురు చూస్తుంటే... ప్రభుత్వం నామమాత్రపు పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని ఆరోపించారు. పరీక్షలకు నాలుగు నెలల సమయం ఇవ్వాలని, నియామక పరీక్ష ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత రాస్తున్న మొదటి డీఎస్సీ కావడం వివిధ జిల్లాలలో పోస్టుల కంటే ఖాళీ స్థానాలే ఎక్కువగా ఉండడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. సామాజిక వర్గాలవారిగా ముఖ్యంగా పురుష అభ్యర్థులకు పోస్టులే లేకపోవడం వలన తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులను పెంచి వారికి న్యాయం చేయాలని కోరారు.

మహిళా రిజర్వేషన్‌లో బీసీ మహిళలకు సబ్ కోట కేటాయించాలి : దేశగాని కృష్ణ

నవతెలంగాణ-చిన్నగూడూరు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దేశగాని కృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళలకు 33శాతంరిజర్వేషన్లు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని అయితే 1996 సంవత్సరంలో పార్లమెంట్‌లో వీగిపోయిన బిల్లును ఎటువంటి సవరణలు, మార్పులు చేయకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకులకు కోటా కల్పించకుండా యథాతథంగా ప్రవేశపెట్టడం ఖండిస్తున్నామన్నారు. మహిళాబిల్లులో సబ్ కోటా కేటాయించకుంటే సార్థకత ఉండదన్నారు.



తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

అర్హులైన ప్రతి ఒక్కరికి తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య డిమాండ్ చేశారు. తునికాకు బోనస్ డబ్బుల పంపిణీ విషయంలో జరిగిన అవకతవకలపై బాధ్యత రహితంగా వివరించిన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గూడూరు గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 నుండి 2022 సంవత్సరం వరకు వచ్చిన తునికకు బోనస్ డబ్బులను ఆకు సేకరించిన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. తునికాకు సేకరించిన కూలీలకు కొంతమందికి బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదని వాటిని కూడా వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకుని, పాత పద్ధతిలో ఆకు సేకరణ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తునికాకు బోనస్ డబ్బుల పంపిణీ విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అటవీ శాఖ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు పుల్లన్న, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, బూర్క బుచ్చిరాములు, యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న సిద్దబోయిన జీవన్, పసునూరి రాజమల్లు, మంగన్న దేవేందర్, పూర్ణ చందర్ రామచంద్రు, లక్ష్మయ్య, జామ్లా పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే రెడ్యా

నవతెలంగాణ-మరిపెడ

ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గస్థాయి కుట్టు మిషన్లను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి 100 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలలో నిరుపేదలైన వారికి పది వేల రూపాయలు విలువ గల మిషన్లను వారికి అందిస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని 300 మందికి లక్ష రూపాయల రుణాలు అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు. మరో 121 మందికి లక్ష రూపాయల రుణాలు మంజూరుకి ప్రతిపాదనలు పంపించాలని స్థానిక ఎంపీడీవోలను ఆయన పురమాయించారు. అక్టోబరు 6న ఎన్నికల నోటిఫికేషన్ అవకాశం ఉందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదురుకోవడానికి నాయకులు సిద్ధంగా ఉండాలని వారికి పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు తీసుకుంటున్న లబ్ధిదారుల వెంట ఉండి వారి ఓట్లు చీలకుండా దగ్గరుండి చూసుకోవాలని నాయకులను కోరారు. సీఎం కేసీఆర్‌ని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని, ముస్లిం సోదరులంతా బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే, మహమ్మద్ అలీని మరోసారి డిప్యూటీ సీఎంగా చూస్తారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు తేజావత్ శారద రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ గాదే అశోక్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డిబుచ్చిరెడ్డి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు, ఎంపీడీవో ధన్సింగ్, సరస్వతి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలకు నిధులు మంజూరు

మహబూబాబాద్ జిల్లా మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీలకు 20 కోట్లు నిధులను ఐటీ, పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ తెలిపారు. మున్సిపాలిటీలు అభివృద్ధి కోసం మరిపెడ మున్సిపాలిటీకి 10 కోట్లు డోర్నకల్ మున్సిపాలిటీకి 10 కోట్లు అడగగానే మంజూరు చేసి జీవో ఇచ్చిన మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, డోర్నకల్, మున్సిపల్ చైర్మన్లు గుగులోత్ సింధూర, వాంకుడోత్ వీరన్న, వార్డు కౌన్సిలర్లు బీఆర్ఎస్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎన్కపల్లిలో పోలీసుల కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-మహాదేవపూర్

మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా మహాదేవపూర్ మండల పరిధి ఎన్కపల్లి గ్రామంలో ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారికి తగిన నగదు బహుమతి అందజేసి వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని తెలిపారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. సివిల్ పోలీసులు కిషన్ , విక్రాంత్ మరియు. సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు యువకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్సై అభినవ్



నవతెలంగాణ- కాటారం

రౌడీ షీటర్లు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలో నివసిస్తున్న రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా రౌడీ షీటర్లు యత్నించినా, చట్టాలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని ఎస్సై అభినవ్ హెచ్చరించారు.



సంపద వనాలను జెడ్పీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీలో హరితహారం సంపద వనాల పని ప్రదేశంను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ మంచినీళ్ల వనితకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధి ఉపాధి హామీ పనులకు సంబంధించి జియో టాగింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ తీర్మానంతో నూతన పనులను గుర్తించి అంచనాలు రూపొందించాలని సూచించారు. ప్రతిరోజు శానిటేషన్ నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని ఎంపీఓ ప్రసాద్‌కు సూచించారు. అనంతరం మండల సమస్యల గురించి ఎంపీపీ రాణిబాయ్‌రామారావు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఈసీ మంగీలాల్ టెక్నికల్ అసిస్టెంట్లు మధుకర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంను డీఆర్‌డీఓ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామపంచాయతీ పరిధి మేడిగడ్డ బ్యారేజ్ పక్కన హరితహారం కార్యక్రమం కింద ఏర్పాటు చేస్తున్న సంపద వనాల పని ప్రదేశంను శుక్రవారం డీఆర్‌డీఓ పురుషోత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమై ఆయన మాట్లాడారు. నాలుగు రోజులలోగా అర్చి గేటు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పలిమెల, మహదేవపూర్ మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. జాబ్ కార్డుకు ఆధార్‌కార్డు లింగ్ కానీ కూలీల వివరములను సేకరించి వారం రోజులలోగా ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గుర్తించిన లబ్ధిదారుల భూముల్లో పండ్ల తోటల పెంపకం కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. డ్రిప్ మంజూరుకు హా ర్టికల్చర్ శాఖ వద్ద లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, పలిమల ఏపీఓ సునిత, మహదేవ్‌పూర్ ఈసీ మంగీలాల్, పలిమెల ఈసీ శ్రీకాంత్, మధుకర్, కిరణ్ టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు హాజరైనారు.

ప్రాజెక్టు డైరెక్టర్, మేనేజర్‌ల తనిఖీ

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్, గణపురం గ్రామాల్లో శుక్రవారం ఆసరా పింఛన్ల అందజేతను ప్రాజెక్టు డైరెక్టర్ గోపాల స్వామి. ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. చెల్పూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి పింఛన్ల చెల్లింపుదారులతో మాట్లాడారు. అనంతరం గణపురం గ్రామ పంచాయతీకి చేరుకుని లబ్ధిదారులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆసరా పథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెల 2 లేదా మూడు తేదీలలో సదరం క్యాంపులను తప్పకుండా నిర్వహించాలని జిల్లా డీపీఎం నారాయణ, ఏపీఎం మంజులకు సూచించారు. సమస్యలు పరిష్కారం కాకుంటే జిల్లా, రాష్ట్రస్థాయిలో పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, పంచాయతీ కార్యదర్శులు ముక్కెర హేమంత్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాలను శుక్రవారం కాటారం ఎంపీడీవో శంకర్‌నాయక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. గురుకుల కళాశాలకు సంబంధించిన రికార్డులను, బాలికల హాజరు పట్టికను పరిశీలించారు. వంటగదిని, మెనూ ప్రకారం వండిన వంటలను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో బోధనా అంశాలను పరిశీలించారు. కళాశాల మొత్తం పరిశీలించారు. మిషన్ భగీరథ నీరు సకాలంలో వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ లలిత, కళాశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ఎండీ శేగిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఎంఈఓ తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాలను, ఎల్కేశ్వరం అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఎంఈఓ దేవానాయక్ సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు, పారిశుధ్యం విద్యా సామర్థ్యాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. మన ఊరు మనబడికి సంబంధించిన పనులను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రాగి జావా వంటి పోషకాలు అందేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని నారాయణపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 103 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి జ్వర బాధితుల రక్త నమూనాల సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్షలు నిర్వహించిన రోగులందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచ్ గైకోటి సునీత రవి, ఉపసర్పంచ్ ఎండీ రజాక్, గ్రామ కార్యదర్శి చంద్రారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రాము, ఏఎన్ఎం యాదలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్వైజర్ రమా, అంగన్వాడీ కార్యకర్తలు మాలతి, పారిజాతం, ఆశలు జరీనా, పవిత్ర తదిరులు పాల్గొన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లు, ల్యాబ్‌లు సీజ్

వైద్యారోగ్యశాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లు ల్యాబ్‌లను సీజ్ చేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. శుక్రవారం పస్రా గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు దాడులు చేపట్టి పలు క్లినిక్‌లు, ల్యాబ్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ పస్రా గ్రామానికి చెందిన ఆర్ఎంపీలు నాగరాజు కాంతారావు, వెంకటేశ్వర్లు ముగ్గురు నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు నిర్వహిస్తుండడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. వారు ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్నట్లు తనిఖీలో తేలిందన్నారు. ఎంబీబీఎస్ డాక్టర్ ద్వారా రిజిస్టర్ అయి లైసెన్స్ కలిగి ఉంటేనే క్లినిక్ నిర్వహించాలని అన్నారు. గ్రామంలోని సుజాత ల్యాబ్ యాజమాన్యం ప్రభుత్వ నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు టెస్టులు నిర్వహిస్తున్నందున చర్యలు తీసుకున్నామని అన్నారు. లక్ష్మీ ల్యాబ్ అనుమతి కోసం దరఖాస్తు చేసినందున అనుమతి వచ్చేవరకు వేచి ఉండకుండా తెరవడంతో చర్యలు తీసుకున్నామన్నారు. సూర్య క్లినిక్ ఎంబీబీఎస్ డాక్టర్‌తో వైద్యం నిర్వహిస్తున్నప్పటికిని లైసెన్స్ లేదని అన్నారు. మండల వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలువురిపై భవిష్యత్‌లో చర్యలు తప్పవని అన్నారు. త్వరలోనే ఆర్ఎంపీ వైద్యులకు కౌన్సిలింగ్ నిమిత్తం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను నిష్ణాతులైన వైద్యుల సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. డీపీఎస్ఎం తిరుపతయ్య పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే ఆస్పత్రులు సీజ్ చేస్తాం...

జిల్లా వైద్య అధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రైవేట్ ఆస్పత్రిలో రోగుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తే ఆసుపత్రులను వెంటనే సీజ్ చేస్తామని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలిపారు. మండల కేంద్రంలో జిల్లా వైద్యాధికారి తో పాటు వైద్య బందం ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. స్రవంతి నర్సింగ్ హెూమ్ లో తనిఖీ చేయగా రోగుల రద్దీ ఎక్కువగా ఉండడాన్ని గమనించారు. దీంతో ల్యాబ్ పరికరాలను అందులో వాడే కిట్లను పరిశీలించి రోగుల సమాచారాన్ని సేకరించారు. ఆ సమయంలో వైద్యులు లేకపోవడంతో సిబ్బందినీ ఆదేశించారు ఫీజులు అధికంగా తీసుకోవద్దని రోగుల పరిస్థితి కూడా గమనించాలన్నారు. పరీక్షల పేరుతో ఎక్కువగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆయన తనిఖీ చేసి ఆసుపత్రుల పనితీరుపై అగ్ర వ్యక్తం చేశారు. పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. అనుమతులు లేని ప్రైవేట్ ఆరోగ్య కేంద్రాలను వెంటనే తొలగించాలని లేనట్లయితే క్రిమినల్ కేసులు పెడతామని సదర్ వ్యక్తులను మందలించారు .

షాపుల నిర్వహణకు టెండర్లు

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో వివిధ షాపులు నడుపుకునేందుకు శుక్రవారం టెండర్లు నిర్వహించారు. ఇందులో కూల్ డ్రింక్స్ , మిఠాయి షాప్ నడుపుకునే హక్కునకు సరైన వేలం వచ్చినందున ఫైనల్ చేశామని, మిగతా 5 టెండర్లకు సరైన వేలం రానందున వాయిదా వేసినట్టు ఆలయ ఈవో ఎస్ మహేష్ తెలిపారు. ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రామ్ రెడ్డి, టెండర్‌దారులు పాల్గొన్నారు

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన భూక్య కన్ననాయక్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుని కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల కోసం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఇటీవల ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష విలువైన ఎల్ఓసీఎల్ఓసి మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే సహాయకులు తెలిపారు. ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం వర్షం కారణంగా పూర్తి స్థాయిలో సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేసినట్టు ఎంపీడీఓ కృష్ణవేణి తెలిపారు.

గురుకుల ఫలితాలు ఆలస్యంగా విడుదల చేయాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్రంలో ఇటీవల గురుకుల ఉపాధ్యాయుల ఎంపికకు జరిగిన పరీక్ష ఫలితాలను ఆలస్యంగా విడుదల చేయాలని జిల్లా గురుకుల గెస్ట్ టీచర్స్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సంఘాని వెంకటప్రసాద్, సముద్రాల సురేష్ అన్నారు.శుక్రవారం మండలంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల టీఎస్‌పిఎస్ గ్రూప్-1, గ్రూప్-2, జూనియర్ లెక్చరర్, గ్రూప్-4 పరీక్షలు నిర్వహించిందని, వాటి ఫలితాలు, నియామకం జరిగిన తర్వాతే గురుకుల నియామకాలు చేపడితే చాలా మంది అభ్యర్థులకు మేలు జరుగుతుందన్నారు. ఒకవేళ ముందే గురుకుల నియామకాలు చేపడితే, గురుకులాల్లో మళ్ళీ ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు. 2018లో ఇదే సంఘటన పునరావృతం అయిందని అన్నారు. నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని గురుకుల నియామకాలు చేపట్టాలని గురుకుల కన్వీనర్ మల్లయ్య భట్టును నిరుద్యోగ యువత తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జి లావణ్య, సాంబరాజు, ఎండీ అక్బర్, దేవేందర్, దామోదర్, సంజీవ్, రాజేందర్, విజయ్, సురేందర్,అశోక్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం



భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు అనేక నిధులు మంజూరు చేశారన్నారు. అనంతరం మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, బీసీబంధు, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కుందూరుపల్లి గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ. బొబ్బులోని పల్లి సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం బస్వారాజుపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకు ధర్మారావుపేట గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లను నగరంపల్లి అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొండాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన సీతారాంపూర్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. బుద్దారం హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ, గణపురం మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

నియోజక వర్గ ప్రజలే నా కుటుంబ సభ్యులు

డబ్బు సంచులకు ప్రజాసేవకు మధ్య పోటీ

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



ములుగు నియోజకవర్గమే తన ఇళ్ళని నియోజక వర్గ ప్రజలే తన కుటుంబమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్‌లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ ములుగు మండల విస్తృత స్థాయి సమావేశంలో సీతక్క మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఐదేండ్ల కిందల నిరుద్యోగ భృతి పేరుతో ఓట్లు దండుకున్న కేసీఆర్ ఇప్పటికీ నిరుద్యోభృతి అమలు చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్న కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నాడని అన్నారు. ప్రజాసేవ, డబ్బు సంచుల మధ్య యుద్ధం మొదలవుతుందని, ప్రశ్నించే గొంతు నొక్కేందుకే కుట్రలు చేస్తున్నారని అన్నారు. తనను ఓడించడానికి డబ్బు సంచులతో తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. పదేండ్లలో చేయని అభివృద్ధి మళ్ళీ అధికారంలోకి వచ్చి అభివృద్ధి చేస్తా అంటే ప్రజలు నమ్మరని అన్నారు. ములుగు నియోజక వర్గం లో ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కెసిఆర్ చేసిన మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ గ్రామాల నుండి 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ, ఉపాధ్యక్షులు లకుపతి రాము పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒక్క రోజు ఫీజు దీక్ష

నవతెలంగాణ - ములుగు



పెండింగ్‌లో ఉన్న రూ.5177 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఫీజు దీక్షను జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ ముందు టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ స్కాలర్షిప్‌కు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ అందించాలని అఅన్నరు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయికుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. కేజీ టూ పీజీ అమలు చేయాలని, జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలు చేయాలని అన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, డీవైఎఫ్ఐ నాయకులు సునిల్ సంఘీభావం తెలిపారు. దీక్షలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేస్, యుగెందర్, శివ, మానస, పూజిత, తిరుమల 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె @12వ రోజు

నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజు కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసన గా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె సరోజన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. నాడు చంద్రబాబు హయంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా వెళ్ళితే కార్మికులపై గుర్రాలతో తొక్కించి, లారీచార్జీ,వాటర్ ట్యాంకర్లతో కొట్టించిన ప్రభుత్వం నేడు ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు సమ్మెలో ఉంటే, ఇతర రంగాల ఉద్యోగులను తీసుకువచ్చి ఆ సెంటర్లను ఓపెన్ చేసేలా ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రకటించి కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పద్మరాణి, మోక్ష రాణి, రేణుక, సుమతి పద్మావతి, కొమురమ్మ, రాజమ్మ, మానస, కల్పన, వనిత, విజయలక్ష్మి, సౌజన్య, సన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండల కేంద్రంలో...

తాడ్వాయి : అంగన్వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురెందుల సమ్మక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 11 నుండి ప్రారంభమైన అంగన్వాడీల నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరింది. మండలంలోని అంగన్వాడి టీచర్లు వినూత్నంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేసి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు జమున, నాయకులు సరిత, నిర్మల, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.





విద్య, వైద్య రంగాల్లో పురోగతి : కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

వెనుకబడిన జిల్లాల అభివృద్ధిలో పురోగతి సాధించేందుకు చేపట్టిన అస్పిరేషనల్ జిల్లా కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ సంస్థ ద్వారా విద్యా, వైద్య రంగంలో ములుగు జిల్లా ఎంతో పురోగతి సాధించిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీతి అయోగ్(చింతన్ శిబిర్) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి చింతన్ శిబిర్ ఎంతగానో దోహద పడుతుందని కలెక్టర్ అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 100 శాతం కన్నాయిగూడెం మండలాన్ని అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) వెంకన్న, డీఆర్డీఏ నాగ పద్మజ, డీపీఓ వెంకయ్య, డీడబ్ల్యూఓ ప్రేమలత, కన్నాయిగూడెం మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

ఫిర్యాదుదారులకు భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. శుక్రవారం ములుగు పోలిస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డ్సును తనిఖీ చేసారు. కేసుల నమోదు వాటి స్థితిగతులను ఎస్సై, సీఐలను అడిగి తెలుసుకుని తగు సూచనలిచ్చారు. స్టేషన్ లోని ఆయుదాలు, వాటి నిర్వహణ భద్రత వంటి అంశాలను పరిశీలించారు. పోలిస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఫిర్యాదుదారులు మాత్రమే పోలీస్ స్టేషన్ లోకి రావాలని, భద్రత కోణంలో మరింతగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారు ల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పోలిస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని మహిళా సిబ్బంది, ఇతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రవీందర్, సీఐ రంజిత్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమ్మె నోటీస్ అందజేసిన ఆశావర్కర్లు

నవతెలంగాణ-వాజేడు

ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించడంతో వాజేడు మండలంలో శుక్రవారం ఆశా వర్కర్స్ మండల తహసీల్దార్, వైద్యాధికారి, ఎస్సైకి సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్ మాట్లాడుతూ ఆశలు రాష్ట్ర వ్యాప్తంగా 25 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్టు తెలిపారు. ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పారితోషకం లేని పనులు ఆశాలతో చేయించొద్దని అన్నారు. వారి డిమాండ్ల సాధన కోసం సమ్మెలోకి వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు నల్లెబోయిన దేవి, యాలం శాంతకుమారి, చింత పుష్ప, అల్లి జ్యోతి, సరిత, శివకుమారి, కౌశల్య, శుశీలా, మానస తదితరులు పాల్గొన్నారు.

చలో ఇందిరా పార్క్‌కు భారీగా తరలిన కల్లు గీత కార్మికులు

నవతెలంగాణ- ములుగు

కల్లు గీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ఇందిరా పార్క్ ధర్నాకు ములుగు జిల్లా నుండి 30 గీత సొసైటీల నుండి 750 మందికి పైగా గీత కార్మికులు వర్షం ను సైతం లెక్కచేయకుండా హైదరాబాద్ కు వెళ్లారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి గుండె బోయినరవిగౌడ్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా దిగొచ్చి గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. గీత వృత్తికి సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో రద్దు చేసిన గీత సొసైటీలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీహరి గౌడ్, జక్కు రాజు గౌడ్, కారుపోతుల సత్యం గౌడ్, ముసనేపల్లి మొండయ్య గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్,దూలం శ్రీనివాస్ గౌడ్ ఎరుకలి గోవిందరాజు గౌడ్, పాలకుర్తి రవీందర్ గౌడ్,గద్దం శ్రీధర్ గౌడ్, తడుక బాబాన్నగౌడ్,పులి మహేష్ గౌడ్ తాళ్ల పల్లి నరేందర్ గౌడ్,బోనగాని సారయ్య గౌడ్, వచ్చావాయి సారయ్య గౌడ్, తదితరులు 750మంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | సెప్టెంబర్ 23, 2023 | www.navatelangana.com

జిల్లాస్థాయి కమిటీ మెంబర్‌గా సంతోష్‌గౌడ్



నవతెలంగాణ - ములుగు

దివ్యాంగుల హక్కుల చట్టం-2016 అనుసరించి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లాస్థాయి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఎన్పీఆర్డీ ములుగు జిల్లా అధ్యక్షుడు పొన్నం సంతోష్‌గౌడ్‌ను కమిటీ మెంబర్‌గా ఎంపిక చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత సంబంధిత నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాస్థాయి కమిటీలో ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ, సభ్యులుగా అన్ని శాఖల జిల్లా అధికారులు, దివ్యాంగుల హక్కులు సాధికారత కోసం సేవలు అందించిన ప్రముఖ వ్యక్తులు ఈ కమిటీలో మెంబర్స్ గా ఉంటారని అన్నారు. ఇలాంటి కమిటీలో తనను ఎంపిక చేయడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి, డిసేబుల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ అధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి సిరికొండ పరామర్శ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పర్లపల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ కార్యదర్శి అబ్బు రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్లభీం మల్లయ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



అభినందన సన్మాన సభ

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జలగిరి శంకర దాసమయ్య దేవాలయం ఆవరణలో శుక్రవారం మేర కుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీపతిబాపు అభినందన సన్మాన సభ జరిగింది. మహాదేవపూర్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు సాధించినందుకు సర్పంచ్ శ్రీపతిబాపును సన్మానించారు. కుల సంఘం సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పెండ్యాల మమత మనోహర్ దంపతులను సర్పంచ్ సన్మానించారు. పుట్టిన ఊరుకు సేవ చేసే అవకాశం లభించడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా పెండ్యాల మమతకు అవకాశం దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యే గా పనిచేసింది నాలుగు ఏండ్లే ఐనా తెలంగాణ ప్రభుత్వం నుండి 47 డబుల్ బెడ్ రూమ్ లు కట్టించిండని అన్నారు. ఇందులో 2ఇండ్లు మేర కుల సంఘానికే వచ్చాయని గుర్తు చేశారు. పుట్ట మధు ఎమ్మెల్యే ఐతే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దుతున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో మేర కుల సంఘం మండల అధ్యక్షులు కొక్కు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల నరసింహస్వామి, కుల సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ లోకి వలసల పర్వం

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవల కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. తాజాగా మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజు కులస్తులు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో శుక్రవారం చేరారు. మంథని పట్టణంలోని రాజగృహలో ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ రిజిస్టర్‌లో నమోదైన గృహాల జాబితా ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

డిమాండ్ రిజిస్టర్‌లో నమోదైన గృహాల జాబితా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్‌కు శుక్రవారం తాడిచెర్ల గ్రామానికి చెందిన ఇందారపు శివ కుమార్ ఫిర్యాదు చేశాడు. మండలంలోని కాపురం బ్లాక్-1 ఓసీపీకి డేంజర్ జోన్‌లో తాడిచెర్లలో 2019 నుంచి 2022 వరకు నూతనంగా నిర్మాణం చేసిన, పాత ఇండ్ల సంబంధించిన, గ్రామపంచాయతీలోని డిమాండ్ రిజిస్టర్‌లో నమోదు చేసిన, రికార్డులలో బ్లాక్ వైజ్‌గా మ్యాన్యువల్ రసీదులు, ఆన్ లైన్‌లో ఉన్న రసీదులు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా పంచాయతీ అధికారులను 26-9-2022న దరఖాస్తు చేస్తే నేటికి సమాచారం ఇవ్వలేదని అన్నారు. 22-2-2023న మండల పరిషత్ కార్యాలయంలో సమాచారం కోసం దరఖాస్తు చేసిన ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా సమాచారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

గౌడ సంఘం అధ్యక్షులుగా మాడగాని శంకర్



నవతెలంగాణ-రేగొండ

రేగొండ గౌడ కుల సంఘం అధ్యక్షులుగా మాడగాని శంకర్ గౌడ్ రెండోవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, రేణుకఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో గౌడ్ కుల సంఘం కమిటీ ఎన్నికలు నిర్వహించుకున్నారు. అధ్యక్షులుగా రేగొండ మండల కేంద్రానికి చెందిన మాడగాని శంకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుని మోడెమ్ ఉమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు గండి శంకర్, పోడేటి సుదర్శన్, పూజారి బిక్షపతి, మాడగాని రామ్ చందర్, తడక సతీష్, పోడేటి రవి, కొండి తిరుపతి, బైరగాని వెంకన్న, ఎల్లస్వామి మల్లేష్, శేఖర్, బాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుడిపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్

నవతెలంగాణ -కాటారం

దళితుడిపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాటారం మండల కేంద్రంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన వావిళ్ళ రవి, వావిళ్ళ లింగయ్య(ఎస్సీ)ను అదే గ్రామానికి చెందిన గోపాల్(బీసీ) ఈనెల 20న కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్టు తెలిపారు. నిందితుడు గోపాల్‌ను తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకేనా సంక్షేమ పథకాలు...

గ్రామపంచాయతీల్లో గృహలక్ష్మి లొల్లి
కలెక్టర్ న్యాయం చేయాలని పేద ప్రజల వేడుకలు



నవతెలంగాణ -తాడ్వాయి

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధువు, బీసి బంధు, మైనార్టీ బంధు, గృహాలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకేనా అని, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలోని ఇండ్లు లేని నిరుపేద ప్రజలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ రూలింగ్ పార్టీ సర్పంచులు వారు ఇష్టారాజ్యంగా ఎవరికి తెలియకుండా వారికి ఇష్టం వచ్చినట్టుగా, ఇల్లు ఉన్న వారికే గహలక్ష్మి ఇండ్లు మంజూరయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదని సర్పంచులను నిలదీశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు సమాచారం లేకుండా గ్రామసభల తీర్మానం లేకుండా, ఇష్టారాజ్యంగా ఇండ్లు లేని వారికి కాకుండా, ఇండ్లు ఉన్న వారికే గహలక్ష్మి ఇల్లు మంజూరైనట్లు పేద ప్రజలు ఆందోళన చేశారు. శుక్రవారం కామారం(పిటి) గ్రామపంచాయతీకి, ఇల్లు లేని పేదవారు గ్రామపంచాయతీ చేరుకొని మీ(సర్పంచ్) అనుమతి లేకుండా అనర్హులకు ఇల్లు ఎలా వచ్చాయని సర్పంచ్ రేగ కళ్యాణి నిలదీసి, కుర్చీలు పగలకొట్టి గ్రామపంచాయతీ లో ధర్నా చేశారు. కామారం(పిటి) సర్పంచ్ రేగా కళ్యాణి మాట్లాడుతూ నాకు ఎలాంటి సంబంధం లేకుండా, గ్రామ పంచాయతీకి సమాచారం లేకుండా, గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండా గహలక్ష్మి ఇండ్లు వచ్చాయని గ్రామస్తులకు వివరించారు. సర్పంచ్ గ్రామంలో మొదటి పౌరుడు అని, మాకు తెలవకుండా, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూలింగ్ లో ఉన్న సర్పంచులు ఏమో, వారికి తెలిసినప్పటికీ, గ్రామంలో ఎవరికీ తెలువకుండా, కనీసం వార్డు సభ్యులకు తెలవకుండా పంచాయతీ కార్యదర్శి, సర్పంచులు, నాయకులు కుమ్మక్కై, ఇష్టారాజ్యంగా ఇండ్లున్న వారికే గహలక్ష్మి వర్తింపజేశారని, పలు గ్రామపంచాయతీలో నిరుపేదలు నిరసన తెలియజేసి, నిలదీశారు. కలెక్టర్ స్పందించి గహలక్ష్మి లో జరిగిన అవినీతి, అన్యాయాలను సర్వే చేయించి, పార్టీలకతీతంగా అర్హులందరికీ గహలక్ష్మి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటారని, మండలంలోని ఇండ్లు లేని పేద ప్రజలు కోరుకుంటున్నారు.

రామాలయానికి రూ.10 లక్షలు మంజూరు

ఎండోమెంట్ పరిధిలోకి రామాలయం
లక్ష్మణ్ బాబుకు సన్మానం



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం మండల కేంద్రంలోని పురాతనమైన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధి కోసం ఎండోమెంట్ ద్వారా రూ.10లక్షలు మంజూరైనట్టు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మినర్సింహరావు(లక్ష్మణ్‌బాబు) తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో రామాలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్, అర్చకులు, డైరెక్టర్లు కలిసి లక్ష్మణ్‌బాబును సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాలయం దేవాలయం ఎండోమెంట్‌లోకి చేర్చడం జరిగిందని అన్నారు. మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ ద్వారా ఎండోమెంట్‌లోకి రావడం ఆనందంగా ఉందన్నారు. రామాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. ప్రహరి, ఆలయ గోపురం సుందరీకరణ, ఫంక్షన్‌హాల్‌తోపాటు యజ్ఞశాల నిర్మాణానికి కూడా కృషి చేస్తానని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన ఒక్క రోజులోనే శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని ఎండోమెంట్‌లోకి చేర్పించి దేవాదాయశాఖ నుండి నిధులు మంజూరు చేయించడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, రామాలయం కమిటీ సభ్యులు లక్ష్మణ్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, అలువాల శ్రీనివాస్, ప్రదీప్‌రావు, బ్రహ్మం, చిత్తుబొత్తుల సదానందం, పెండ్యాల సంతోష్, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని అంగన్‌వాడీల వినూత్న నిరసన



నవతెలంగాణ-మల్హర్‌రావు

అంగన్ వాడిల,ఆయాల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 12వరోజుకు చేరుకొంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మండల కేంద్రమైన తాడిచెర్లలో తహసీల్దార్ కార్యాలయం ముందు వినూత్నంగా మోకాళ్లపై నిరవధిక సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్ టీచర్‌కు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ వర్తింపజేయాలని,హెల్త్ కార్డు రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. జీతంలో సగం పింఛను ఇవ్వాలని,పెండింగ్ బిల్లులు, టీఏ, డీఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులు భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో డీఈఓ కార్యాలయం వద్ద వంట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులుగా పనిచేస్తున్నారని అన్నారు. వారే పెట్టుబడి పెట్టి వంటలు చేస్తే బిల్లులు కూడా నెలనెలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వెయ్యి రూపాయలు మాత్రమే వేతనం అందిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా రూ.3000 అందిస్తామని చెప్పినా నేటికీ అమలు జరగలేదని అన్నారు. పెంచిన వేతనాలు నేటికీ విడుదల చేయలేదని అన్నారు. వంట బిల్లులు కూడా ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి 2022 నుండి ఏరియర్స్ తో సహ పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు అందించాలని డిమాండ్ చేశారు.ఈనెల 26 వరకు సమస్యలు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 27 న చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, జేరిపోతుల పైడిబాబు, శ్యామ్ సుందర్, రాజక్క, నీలమ్మ, భారతి, రజిత, పార్వతి, సరోజన, రామక్క, పుష్ప,సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, పోశమ్మ, కుడుముల సమ్మక్క, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్మార్ట్ హాజరు ?



అవకతవకలు, అక్రమాలకు చెక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును పారదర్శకంగా నమోదు చేసే ప్రక్రియకు విద్యాశాఖ శ్రీకారం చుట్టినట్లుగా తెలుస్తోంది.ఇకపై విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్ఏ) ద్వారా నమోదు చేయనున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పథకాల అమలులో అవకతవకలకు చెక్ పెట్టేందుకు ఈ నూతన విధానాన్ని అమలు చేయనున్నట్లుగా తెలుస్తోంది. మండలంలో మొత్తం 37 పాఠశాలలు ఉండగా ఇందులో జిల్లా పరిషత్ 5, ప్రాథమిక 27,ప్రాథమికోన్నత 2, ఒక మోడల్,ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి.ఇందులో మొత్తం 1853 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. ప్రస్తుతం అమలు చేయనున్న ఫేస్ యాప్ కు సంబంధించి ఇప్పటికే విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నారు. మండలంలో ఇప్పటికే 90 శాతం పూర్తియినట్లుగా తెలుస్తుంది. మొదట విద్యార్థుల ఫొటోలు అప్లోడ్ చేసి, వాటి ఫేస్ ము స్కాన్ చేస్తారు. బయోమెట్రిక్ విధానంతో సమయం వధా అవుతుండటంతో ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు త్వరగా పూర్తి చెసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి పాఠశాలకు ప్రభుత్వం ఇటీవల ఆండ్రాయిడ్ మొబైళ్ళు,టాప్ లు అందజేసింది.వీటి ద్వారా ఈ హాజరు విధానాన్ని అమలు చేయనున్నారు. తద్వారా ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు అనే విషయం రాష్ట్రస్థాయిలో అధికారులు తెలుసుకునే అవకాశం ఉంది. ఉపాధ్యాయులకు సైతం త్వరలో ఈ యాప్ ద్వారా హాజరు విధానం అమలు చేసే అవకాశం ఉంది.చాలా పాఠశాలల్లో మరమ్మతులు పేరుతో బయోమెట్రిక్ యంత్రాలు మూలన పడేశారు. విద్యార్థుల హాజరు తెలియజేసే ప్రక్రియలో భాగంగా ఫేస్ యాప్‌ను విద్యాశాఖ తోసుకొచ్చింది. ఈ విధానం ద్వారా ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు.మధ్యాహ్నం ఎంతమందికి భోజనం పెట్టాలనే వివరాలు కచ్చితంగా నమోదు కానున్నాయి. యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కాలర్ సిప్ వంటి విషయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. పాఠశాలలకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులకు సైతం ఈ యాప్ ద్వారా చెక్ పెట్టాలని యోచిస్తోంది.

ప్రక్రియ కొనసాగుతోంది

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఫేస్ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు ప్రక్రియ కొనసాగుతోంది.విద్యార్థుల పూర్తి వివరాలు నమోదు చేస్తున్నాం.ఉపాధ్యాయులకు సైతం ఈ యాప్ పై అవగాహన కల్పించాం.త్వరలోనే మండలంలో నూతన హాజరు విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.మండలంలో కొండంపేట,నాయకపు పల్లి మినహా అన్ని గ్రామాల్లో పూర్తి చేశాము.ఇప్పటికే 90 శాతం పూర్తియింది.

దేవానాయక్, ఇన్‌చార్జి విద్యాధికారి

మండలంలో...

ప్రాథమిక పాఠశాలల...27
ప్రాథమికోన్నత పాఠశాలలు...2
జిల్లా పరిషత్ పాఠశాలలు....5
మోడల్ స్కూల్..1
కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల....1
బిసి,గిరిజన సంక్షేమ పాఠశాల...1
మొత్తం..విద్యార్థులు...1853



మాచర్ల సురేష్‌పై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల ఓ మైనార్టీ వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఇదే గ్రామం అధికార పార్టీకి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ మాచర్ల సురేష్‌పై ప్రభుత్వం, పోలీస్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుని బాధితురాలుకు న్యాయం చేయాలని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిరుపేద మైనారిటీ వివాహిత స్నానం చేస్తుండగా సురేష్ ఆమెపై అత్యాచారానికి ప్రయత్నం చేయడంతో పురుగుల మందు తాగి చావుబతుకుల్లో ఉందన్నారు. అధికారపార్టీ పెద్దలు, పోలీస్ అధికారులు నిందితున్ని శిక్షించకుండా కాపాడే ప్రయత్నం చేయడం తగదన్నారు. ప్రభుత్వానికి, బిఆర్ఎస్ నాయకులను చిత్తశుద్ధి ఉంటె అత్యాచారానికి పాల్పడిన సురేష్‌ను చట్టానికి అప్పజెప్పి శిక్ష పడేలా చూడాలని అన్నారు. లేదంటే ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షురాలు బిర్నేని బానక్క, ఉపాధ్యక్షురాలు పల్లెర్ల కవిత, తాండ్ర శాంతమ్మ, కొలుగురి స్వప్న, ఇందారపు పద్మ,రమ, రజిత,లింగమ్మ, గట్టమ్మ, సారమ్మ, నర్సమ్మ, కౌసమ్మ,సమ్మక్క, శ్యామల పాల్గొన్నారు.



నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్లు అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇరువురు కొరియర్లు వాజేడు పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం వెంకటాపురం సీఐ బండారి కుమార్ వివరాలు వెల్లడించారు. వాజేడు మండల పరిధిలో 163 వ జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. ఏటూర్‌నాగారం నుండి వెంకటాపురం వెళ్తున్న ఆటోను తనిఖీ చేయగా ప్రయాణికులో ఒక మహిళ, ఇక పురుషుడు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పట్టుకొనివారి వద్ద ఉన్న బ్యాగ్ పరిశీలించగా పేలుడు పదార్థాలు లభించాయి. ఆరా తీయగా మావోయిస్టు పార్టీ కొరియర్‌లుగా పనిచేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారిలో మహిళా కొరియర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, రథగ్గంబాల బస్తి, సెకండ్ ఇంక్లైన్ కు చెందిన కలువల ఐలమ్మ అలియాస్ మీనా ల్యాబ్ టెక్నీషియన్‌గా గుర్తించారు. మరో వ్యక్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాగారం గ్రామానికి చెందిన అల్లూరి దేవేందర్ రెడ్డి లారీ ఓనర్‌గా గుర్తించారు. వెల్లడించారు. కలువల ఐలమ్మ అలియాస్ మీనా వద్ద 5420 రూపాయల నగదు తో పాటు 10 మీటర్ల కార్డెక్స్ వైర్, డేటానేటర్ 1, బ్యాటరీ సేల్స్ రెండు, టిఫిన్ బాక్స్, పది మీటర్ల ఎలక్ట్రికల్ వైర్, సాంసంగ్ సెల్ఫోన్1, ఐ డ్రాప్స్1, కాస్టర్ ఎంజి క్రీమ్ 25 గ్రామ్స్1, మేడి గ్రిప్ ఇంజక్షన్స్, ప్లాస్టర్ 25, ఒక ఎస్బిఐ ఎటిఎం కార్డు, ఉన్నాయి. రెండో వ్యక్తి అల్లూరి దేవేందర్ రెడ్డి వద్ద కూడా 1540 నగదుతో పాటు పేలుడు పదార్థాల సామాగ్రి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. కాగా నిషేధిత మావోయిస్టు పార్టీ వారికి ఎటువంటి సహకారం అందించొద్దని సూచించారు. వారితో కలిసి చట్ట వ్యతిరేక పనులు చేపట్టకూడదన్నారు. నక్సల్స్ వారి స్వార్థ ప్రయోజనాల కోసమే అమాయక గిరిజనులను వాడుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉసి గొలుపుతున్నారని అన్నారు. వారికి సహకరించొద్దని సిఐ కుమాం తెలిపారు.

ఎమ్మార్పీఎస్ ఉదారత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామానికి చెందిన నిరుపేద వెంకటేష్ గుండెపోటుతో మృతిచెందాడు. సొంత ఇల్లు లేకపోవడంతో ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని అంత్యక్రియల వరకు ఆశ్రయం నిమిత్తం బాధితులకు ఇచ్చి ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి ఉదారత చాటుకున్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల రాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ గోవిందరావుపేట మండల ఇన్‌చార్జి గడ్డం సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పసుల సమ్మయ్య మాదిగ, దేపాక చిన్న ఎల్లయ్య మాదిగ, ఇరుగు ఆజాద్ మాదిగ, ఎమ్మెఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ అభివృద్ధి కమిటీ



నవతెలంగాణ-ధర్మసాగర్

హైద్రాబాద్ లోనీ కల్వకుంట్ల కవిత గారిని బంజారాహిల్స్ లోని వారి నివాసంలో శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం కమిటీ సభ్యులు పార్లమెంట్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో శుక్రవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం ఛైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర ఆధ్వర్యంలో ముప్పారం గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని జాగతి అధినేత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం పునఃప్రాణప్రతిష్ట నవంబర్ లో చేయనున్నట్లు వారి దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అభివద్ధి కార్యక్రమాలను వారికి పూర్తిగా వివరించి,ఈ నేపథ్యంలో ఈసారి గ్రామంలో జరిగే బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనెల సమ్మక్క రాజయ్య, ఉపసర్పంచ్ వేములకొండ రజిత భిక్షపతి, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్ కుమార్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కొన్నె రవీందర్ రెడ్డి, దారపు రాములు,కోశాధికారి కుడితాజీ రవీందర్, జాయింట్ సెక్రటరీ అన్నం అశోక్, సులుగూరి భిక్షపతి, సాంబారాజు, కష్ణంరాజు, కోరుకొప్పుల అనిల్, వల్లేపు మొగిలి, వార్డ్ మెంబర్ సతీశ్, పొనబోయిన వీరయ్య, చెల్లోజు నాగభూషణం, కందారపు రామకష్ణ, మారబోయిన తిరుమల్, కందుకూరి రవి, గడ్డం చందు, గొళ్ళెన లింగయ్య, వజ్ర రాజాబాబు, గూళ్ళ కొమురయ్య తధితరులు పాల్గొన్నారు.

గోడ కూలి మృత్యువాత పడిన కుటుంబాలకు జడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

ఒక్కో కుటుంబానికి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- శాయంపేట

శాయంపేట గ్రామంలో శిథిలావస్థకు చేరిన గోడ ఇటీవల కురిసిన వర్షాలకు అకస్మాత్తుగా కూలిపోవడంతో మోరే సాంబయ్య, లోకలబోయిన సారలక్ష్మి అక్కడికక్కడే మరణించగా, ఆసుపత్రికి తరలిస్తుండగా భోగి జయమ్మ మరణించారు. పరకాల ప్రభుత్వాసుపత్రిలో వీరి భౌతిక కాయాలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి నివాళులు అర్పించారు. కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఒక్కొక్క కుటుంబానికి 5000 నగదు ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ సుమన్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

పార్టీ కండువా కప్పీ స్వాగతించిన ఎమ్మెల్యే ఆరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 2వ డివిజన్ వంగపహాడ్‌తో పాటు 65వ డివిజన్ పరిధి దేవన్నపేటకు చెందిన 50 మంది వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు పెరిగాయన్నారు. రాబోయే ఎన్నికల్లో వర్ధన్నపేటలో మూడో సారి బీఆర్ఎస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కష్ట పడాలని, కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు వేధిక జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయావ్, పీఏసీఎస్ చైర్మెన్ మేరుగు రాజేష్‌గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జంగ కుమార్‌యాదవ్, ముస్కు దేవెందర్, వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన శ్రీపతి అశోక్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 65వ డివిజన్ దేవన్నపేటకు చెందిన బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు శ్రీపతి అశోక్ తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, దేవన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలెపల్లి రాజు, డివిజన్ కార్యదర్శి పోలెపల్లి పెద్దిరాజు, సాంబయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

గాన గంధర్వుడు ఘంటసాల గానావధానం

24 న పద్మశ్రీ ఘంటసాల పాటల ఆలాపన

నవతెలంగాణ-మట్టెవాడ

ఒడిషా రాష్ట్ర కళాకారులచే ఘంటసాల మాస్టారి ఔన్నత్యం తెలిపే ఘంటసాల మాస్టారి గానావధానం, పాటల గాన విభావరి , జీవిత ఘట్టాలను తెలిపే,లఘు నాటికలు ప్రదర్శించనున్నట్లు కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని మట్టెవాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 24 ఆదివారం రోజు వరంగల్ నగరంలోని జెమిని టాకీస్ ఎదురుగా గల పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో "ఒడిశా" రాష్ట్ర కళాకారులు అమర గాయకులైన కీ.శే.ఘంటసాల వెంకటేశ్వరరావు పాటల ఔన్నత్యం, గాయనీ గాయకులచే,మాస్టారి పాటల గానాలాపన, విశిష్టతలను తెలిపే అద్భుతమైన,అపురూపమైన కార్యక్రమాలు నిర్వహిస్తామ్మన్నారు. డాక్టర్ రహమతుల్లా ఆధ్వర్యంలో మాస్టారి జీవిత చరిత్ర ముఖ్య ఘట్టాల విశేషాల గురించి సభికులు అడిగిన ప్రశ్నలకు అలవోకగా, ఆసువుగా అవధాని చెప్పగలిగే,అవధాన కార్యక్రమం వినూత్న,వినోదాత్మక "ఘంటసాల పాటలతో "కబాడీ" ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ భోక్రె, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ జెడ్పి పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎంగా రమణ

నవతెలంగాణ - నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు(ఎఫ్ఏసీ)గా వడ్డే బోయిన రమణ ను నియమిస్తూ వరంగల్ డీఈఓ వాసంతి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు దీర్ఘకాళిక సెలవులో ఉన్నందున వడ్డేబోయిన రమణ కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కల్పతరువు లాంటి ఉన్నత పాఠశాలలో గ్రామవాసులు, పరిసర ప్రాంతాల వాసులు విద్యార్థులను చేర్చి పాఠశాల అభివద్ధికి సహకరించాలన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ, ఉదయం అల్పాహారము, మధ్యాహ్న భోజనం, రాగిజావ వంటి సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఓ వరమని, చదువుకో నటువంటివారు, మధ్యలో మానివేసిన వారు ఇంటర్మీడియట్, 10 తరగతులు ఆరు నెలలలో పూర్తిచేసి రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా అన్ని సౌకర్యాలు పొందవచ్చున్నారు.

గణపతి మండపాలలో అన్నదానాలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వినాయక మండపాల వద్ద అన్నదానాలు చేశారు. ఎల్బీనగర్ తారకరామా వీధిలో స్వర్ణ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఎండి పూర్కాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో అన్నదానం దాతలు గోరంటాల లక్ష్మీ రాజేష్, స్కాలర్స్ విద్యాసంస్థల అధినేత వెంకట్రాజం,యూత్ అధ్యక్షుడు అకేన వెంకటేశ్వర్లు సభ్యులు బిక్షపతి, రవి, మధుర, కిరణ్, నరేష్, ప్రభాకర్ పాల్గొన్నారు. (2) వరంగల్ కూరగాయల మార్కెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు జారతి శ్రీనివాస్, బూరుగుపల్లి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, బాబురావు, అశోక్ బాబు, రేపల్లె రాజు, బేతి రాజు, కామారం రాజు, సత్యనారాయణ, మల్లేశం, హరినాథ్, రవి, భద్రయ్య, సుధాకర్, వీరయ్య పాల్గొన్నారు.

గణనాధునికి పంచామృతాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కాశీబుగ్గలో ఏర్పాటుచేసిన గణపతికి కాశిబుగ్గ వర్తక సంఘం ప్రతినిధులు శుక్రవారం పంచామత అభిషేకం చేశారు.ఈసందర్భంగా వర్తక సంఘం ప్రతినిధులు అఖండ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం సభ్యులు, వర్తక సంగం సభ్యులు పాల్గొన్నారు.



మంచినీళ్లు అనుకొని హైడ్రోజన్ పెరాక్సైడ్ తాగిన కేజీబీవీ విద్యార్థి

ఆస్పత్రిలో చికిత్స చేయించిన సిబ్బంది..విద్యార్థి ఆరోగ్యం సురక్షితం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి పల్లకొండ పూర్ణ ఉదయం టిఫిన్ చేస్తుండగా కతిక పడడంతో మంచినీళ్లు అనుకొని కిటికీ దగ్గర ఉన్న బాటిల్ లో ఉన్న హైడ్రోజన్ పెరాక్సైడ్ తాగింది. త్రాగునీరు అదోలా ఉండడంతో వెంటనే ఉమ్మి వేసింది. ఈ విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేయడంతో హుటాహుటిన పరకాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న విద్యార్థినిని ఏబీఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్ణ ను అక్కడినుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి కుదుటపడినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. త్రాగునీరు అనుకొని వాటర్ బాటిల్ లో ఉన్న హైడ్రోజన్ పెరాక్సైడ్ త్రాగబోయి అదోలా ఉండడంతో వెంటనే ఉమ్మి వేసిందని, ఆమె ఆరోగ్యం బాగానే ఉందని తెలిపింది.

పర్యావరణ పరిరక్షణకు తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

నవతెలంగాణ -నెక్కొండ

భక్తులు, యువకులు పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించేలా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు చేపట్టాలని నెక్కొండ సొసైటీ ఛైర్మన్ మారం రాము అన్నారు. నెక్కొండలోని గౌతమి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ అనంతల మురళి ఆధ్వర్యంలో పాఠశాల అవరణంలో ప్రతిష్టించిన మట్టి గణపతికి రాము పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాల వలన పర్యావరణానికి ఎటువంటి హానీ జరగదని బాధ్యత గల పౌరులందరు పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి నిబంధనలకు లోబడి గణపతిలను ప్రతిష్టించాలన్నారు. అలాగే నెక్కొండలోని గణపతి మండపాల వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి తాటిపెళ్ళి శివకుమార్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఈదునూరి రమేష్, రామాలయ కమిటీ ఛైర్మన్ పొడిశెట్టి సత్యం, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కషి చేయాలని పర్వతగిరి సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో బాగంగా పర్వతగిరి పట్టణం లో"స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు.అనంతరం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాని కాపాడుకోవాలని చెప్పారు.తదుపరి సర్పంచ్ మాట్లాడుతూ సురక్షితమైన మరుగుదొడ్డిని ఉపయోగించాలని, తడి పొడి వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టరుకు అందించాలన్నారు.ఇంకుడు గుంతను తవ్వి అందులోనికి వాడిన నీటిని మళ్లించి నీటిని సంరక్షించాలని, ప్లస్టిక్ వస్తువులు వాడకూడదని చెప్పారు. స్టీల్ వస్తువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్దన్,పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు మరియు సిసి కాంతయ్య సీఎలు ఉమా, కరుణ,నర్మద ,సుబ్రహ్మణ్యం,వివో అధ్యక్షులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు కలిసి అంగన్వాడి ఒకటవ సెంటర్లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ రాణి పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఆరోగ్యమైన బిడ్డలను పొందాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్టు ఉపయోగించి పుట్టబోయే బిడ్డకు మంచి ఆరోగ్యాన్ని అందించాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ దావకానాలలో పరీక్షలు నిర్వహించుకుని డెలివరీలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు నవ్య, రమ్య, కావ్య, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, సునీత, భాగ్యలక్ష్మి, సువర్ణ, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శాంతి దీక్షలు ప్రభుత్వానికి కనపడుట లేదా

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

విసి రిజిస్ట్రార్లను తప్పించి యూనివర్సిటీ విద్యార్థులకు న్యాయం చేయాలి ప్రవేట్ యూనివర్సిటీ అధినేతల కనుసైగలో కె.యూ వి.సి రమేష్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ లు పిహెచ్డీ ఫలితాల్లో అవినీతి అక్రమాలు చేసి విద్యార్థులు చేస్తున్న దీక్షలు పైన స్పందించకుండా ఉండడం దుర్మార్గం అని విశ్వ బ్రాహ్మణ యూత్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు వేణు చారి అన్నారు. 16వ రోజు దీక్షలను విశ్వబ్రాహ్మణ యూత్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఐలపురం వేణు చారి విద్యార్థులకు పూలదండ లు వేసి ప్రారంబిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గత 20 రోజుల క్రితం విడుదలైన పిహెచ్డి పలితాలు అవినీతి అక్రమాలు జరిగాయని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై వి.సీ రమేష్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ లు కుట్రలు చేసి పోలీసుల చేత కొట్టించడం ఏమని చర్యాని హేయమైన చర్యని వెంటనే ప్రభుత్వం లేదా గవర్నమెంట్ స్పందించి వి.సి మరియు రిజిస్ట్రార్ లను బర్తరపు చేసి విద్యార్థులు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసుల చేతిలో గాయపడ్డ కె.యూ జాక్ నాయకులు అంబలా కిరణ్, మాచర్ల రాంబాబు,అరెగంటి నాగరాజు,అంకిల్ల శంకర్ మట్టెడ కుమార్ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి, మెడ రంజిత్,మందా వీరస్వామి,బి.నరసింహ రావు, తల్లాపెల్లి నరేష్ ,బొట్ల మనోహర్,ఎమ్.డి పాషా,గుండేటి సుమన్ , తాటికాయల రమేష్, కాయిత నాగరాజు,భార్గవ్,జగదీష్ తదితరులు ఉన్నారు. అనంతరం సాయంత్రం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గజ్జెల మల్లేష్,గుజ్జులా శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.

రైతు వేదికలో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-పలిమెల

పలిమెల రైతు వేదికలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని వింగుల అధికారులు పాల్గొని వివిధ రకాల అభివద్ధి కార్యక్రమాలపై చర్చ నడిచింది ఈ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా నీతి అయోగ్ ద్వారా వచ్చే నిధులని ఉపయోగించి పలిమెల మండల అభివద్ధి తో పాటు అన్ని గ్రామాల అభివద్ధికి పాటుపడాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చల్ల ప్రకాశ్ రెడ్డి సిపిఓ సామ్యూల్ జెడ్పి సీఈవో విజయలక్ష్మి డిపిఓ ఆశాలత డీఎంహెచ్వో శ్రీరామ్ అన్ని గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-సుబేదారి

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఒక్కరోజు ఫీజు దీక్ష చేయడం జరిగిందని హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిశ్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ తెలిపారు. హనుమకొండ సుబేదారిలో ఆర్ట్స్ కాలేజ్ దగ్గర తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒక్క రోజు దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదువేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంగా విద్యార్థులు స్కాలర్షిప్ రాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా మొండివైఖరి వహిస్తూ పెరిగిన అధిక ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ ను పెంచాలి అన్నారు. అలాగే స్కాలర్షిప్స్ విడుదలతో ఎలాంటి సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను దష్టిలో పెట్టుకొని స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంటు ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, అనూష జిల్లా కమిటీ సభ్యురాలు మయూరి, మంద వికాస్, ప్రవీణ్ ,రాజ్ కుమార్ ,సందీప్, సాయికుమార్ ,నవీన్, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వేల్పుల సారంగపాణి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అన్నారు.ఈనెల 11 న రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి హెల్పర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, జరుగుతున్న సమ్మెలో భాగంగా ఈరోజు మండలం కార్యాలయం ముందు చేస్తున్న అంగన్వాడీ శిబిరానికి సిఐటియూ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు , షాప్,షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి వేల్పుల సారంగపాణి సందర్శించి సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి గారు సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ, దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి గత 48 సంవత్సరాల అవుతుందని, రానున్న రెండు సంవత్సరాల కాలంలో 50 ఏళ్ల గడుస్తున్న సందర్భంలో, రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడానికి ఇప్పటికీ రాష్ట్రంలో అభ్యర్థులను ప్రభుత్వం ప్రకటించిందని కానీ, అనేక సంవత్సరాల నుండి వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పరిష్కారం చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో వీఆర్ఏ లను, గ్రామపంచాయతీ సెక్రెటరీ లను, కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేసిందని ఆర్టీసీని ప్రభుత్వంలో విలువ చేసిందని వీరి గురించి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం అంగన్వాడీల గురించి ఎందుకు ఆలోచించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడి సంఘాల లేక పోరాటాలు వేయడం జరిగిందని, వీరి ఒత్తిడి మేరకే ఆగస్టు 18న స్వయంగా ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ హైదరాబాదు లో అంగన్వాడి సంఘాలతో జాయింట్ సమావేశం నిర్వహించారని, తెలిపారు. అన్ని అంశాలను చర్చించి కొన్నింటి పైన నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలు భిన్నంగా ఈనెల 25 నా అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ లను ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఉద్యోగులు తీవ్రమైన అసంతప్తిని వ్యక్తం చేయడం జరిగిందని, ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు ఆందోళనలు చెందుతున్నారు. ఈ పరిస్థితులలో పోరాటం తప్ప మార్గం లేదని సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగుల నిరోధిక సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు ఎఐటిసి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర జాక్ ఏర్పాటు చేసి సమ్మెను చేసిన నడుస్తుందని,న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడి టీచర్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని, అదేవిధంగా అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్ సాధించడం కోసం మేధావులు కార్మిక సంఘాలు ప్రజలందరూ వారికి అండదండ ఉండాలని అన్నారు .అదేవిధంగా అంగన్వాడి కార్మికుల న్యాయమైన డిమాండ్స్ కోసం చేస్తున్న పోరాటానికి షాప్ షాపింగ్ మాల్ వర్కర్స్ యూనియన్ హన్మకొండ జిల్లా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని ఆయన కార్మికులకు సంపూర్ణ సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది. ఈ సమ్మెలో కానుకుంట్ల రమాదేవి అధ్యక్షులు, ఓడిశాల శోభారాణి, కే మనోహర, అన్నపూర్ణ, ఉమాదేవి కరుణ ఉమామహేశ్వరి తేజ సరోజ శ్యామల ప్రేమలత విజయలక్ష్మి వనమాల సునీత వసంత రాజమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆరవ డివిజన్‌లో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ డివిజన్ కమ్మరివాడ విశ్వబ్రాహ్మణ విజ్ఞాన మందిరం వారు ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వారితో పాటు స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు డివిజన్ ప్రెసిడెంట్ సుమన్ గౌడ్, అజయ్, రాజేందర్, అరిఫ్, మజీద్, ఉమర్, ప్రదీప్ హరీష్ మరియు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల వినియోగం పై అవగాహన



నవతెలంగాణ-మట్టేవాడ

3వ నేషనల్ ఫార్మకోవిజిలెన్స్ వీక్ లో బాగంగా ఈ నెల 17 నుండి 23 సెప్టెంబరు వరకు జరిగే థీమ్ బూస్టింగ్ పబ్లిక్ కాన్ఫిడెన్స్ ఇన్ ఫార్మకో విజిలెన్స్ లో భాగంగా శుక్రవారం వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానంలో "మెడిసిన్స్ సైడ్ ఎఫెక్ట్స్ రిపోర్టింగ్ ఫారం (ఫర్ కన్స్యూమర్స్" బ్లూ కలర్ ఫారం నుండి వాగ్దేవి ఫార్మసి కాలశాలకు చెందిన విద్యార్థులు దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఔషధాలను వినియోగించినప్పుడు కొన్ని సందర్భాల్లో వచ్చే సైడ్ ఎఫెక్ట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి కె. శేషుభారతి, ఆలయ పర్యవేక్షకులు అద్దంకి విజయ్ కుమార్, డా వి. శ్రీనివాస్, ఫార్మకో విజిలెన్స్ రీసర్చ్ అసోసియేట్, ఏ.డి.ఆర్ . మానిటరింగ్ సెంటర్, కె.ఎం.సి ఎం.జి.ఎం హాస్పటల్ అండర్ నేషనల్ కో-ఆర్డినేషన్ సెంటర్, కళాశాల ప్రిన్సిపల్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీనివాస రెడ్డి, ఎగ్గడి వెంకటేశ్వర్లు, హెడ్ ఫార్మకాలజీ, డ బి.ఎస్. శరవణభవ, హెడ్ ఫార్మ్సి, ఏ. మకరంద్, పి. గిరిజ, వి. రష్మిత, డా బి. అనూష, అగోహ అమరచి జుబిలి, వి. శ్రీలేఖ లు పాల్గొన్నారు.

న్యూ శాయంపేట లో మొసళ్ళ కలకలం

నవతెలంగాణ-హన్మకొండ

ఇటీవల కురుస్తున్న వర్షాలకు హన్మకొండ న్యూ శాయంపేట ప్రాంతంలో జూ పార్క్ వెనుకాల ఉన్న మారుతి నగర్ కాలనీ ప్రాంతంలో మొసళ్ళు కనపడడంతో కాలనీ వాసులు హడలిపోయారు.శుక్రవారం ఉదయం వర్షం నీటిలో జూ పార్క్ లోని ముసల్లు కొట్టుకు వచ్చినట్లు అధికారులు దవీకరించారు. అయితే ముసల్లో ఇలా కాలనీలో సంచరించడం మొదటిసారి కాదని గతంలో కూడా అనేకసార్లు వస్తున్నా కానీ అటవీశాఖ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గణపతి ఉత్సవాల్లో అన్నదానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని ఎస్ పి టి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం బిఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు మారపల్లి సుమన్, మెరుగు రాకేష్, ఎస్ పి టి యూత్ సభ్యులు నాగరాజు, గోపి, వెంకట్, రాజు పాల్గొన్నారు.



ఉట్టి తండా వాసులకు డీజే వితరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏబి తండా గ్రామపంచాయతీ పరిది లోని ఉట్టి తండ వాసుల,యూత్ సభ్యుల కోరిక మేరకు బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.లు 21 వేలతో జేబీఎల్ డి జే, డెక్కు మరియు ఆహుజా అంప్లిఫెయిర్ ను స్థానికులకు అందజేశారు.ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు అనంతరం వీరన్న నాయక్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి : ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి

నవతెలంగాణ-సుబేదారి



ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టి బీజేపీ పార్టీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలపెట్టుకోవలని ఎస్సీల వర్గీకరణ చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి చేశామని జిల్లా ఇంఛార్జి అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు బీజేపీ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవలని ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని జిల్లా ఇంఛార్జి అంబాల చంద్రమౌళి మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఛలో కలెక్టరేట్ లో ముఖ్య అతిథిగా చంద్రమౌళి మాదిగ పాల్గొన్నారన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం మంద కష్ణ మాదిగ నాయకత్వంలో ఇరవై తొమ్మిది సంవత్సరాలుగా జరుగుతున్న పోరాటానికి బీజేపీ పార్టీ మొదటినుండి మద్దతు ఇస్తు వస్తుందని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందని ఇప్పుడు అధికారంలో ఉండి కూడా వర్గీకరణ చెయ్యకుండా మాదిగలను మోసం చేస్తుందని అన్నారు. సమాజంలో సబ్బండ వర్గాల ప్రజల మద్దతు ఇస్తున్న ఎవరి కోసం వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టకుండ ఆపుతున్నారో తెలపాలని డిమాండ్ చేశారు. బీజేపీ పెద్దలు తాము అనుకున్న బిల్లులకు ఎంత వ్యతిరేకత వచ్చినా కూడా అలాంటి బిల్లులను సైతం పార్లమెంట్లో ఆమోదం పొందేలా చేస్తూ మరి ఏ అడ్డంకి లేని వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంట్లో ప్రవేశ పెట్టకుండ ఆలస్యం చేస్తుంటే ఇది ముమ్మాటికీ బీజేపీ పార్టీ మాదిగలను మోసం చేస్తున్నట్టే అన్నారు. మోసం చేస్తే చూస్తూ మాదిగలు ఊరుకోరని దాదాపు తెలంగాణలో మెజారిటీ ఓట్లు ప్రజలు ఉన్న కులం మాదిగ కులం అలాంటి మాదిగలను బీజేపీ పార్టీ దూరం చేసుకుంటే అది బుద్ధి లేని చర్య అవ్తుందని అన్నారు. ఇప్పటికైనా వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టక పోతే మాదిగల మద్దతు లేకుండా కేంద్రం లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి ఎలా వస్తుందో చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు , ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ గంగరావు శ్రీనివాస్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకీళ్ళ రాజు మాదిగ , విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ మాదిగ , ఎమ్మెస్పి జిల్లా కో కన్వీనర్ రాజరపు భిక్షపతి మాదిగ , ఎం వై ఎస్ సీనియర్ నాయకులు చేతాల్లా శివ మాదిగ , ఎమ్మెస్పి జిల్లా నాయకులు బొక్కల నారాయణ మాదిగ , మాట్లా వెంకట స్వామి మాదిగ , రాజరపు కిరణ్ మాదిగ , చీలువేరు సంపత్ మాదిగ , రేణుకుంట్ల దుర్గ ప్రసాద్ మాదిగ , శనిగరపు రవీందర్ మాదిగ ,రేణుకుంట్ల భిక్షపతి మాదిగ , రేణుకుంట్ల మహేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గోవింద్ రవి కుమార్ మాదిగ , నాయకులు జీల్లెల మురళి మాదిగ , మంద వర్ధన్ మాదిగ , చిలుక రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేరుతో ఇతర పార్టీ కార్యకర్తలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ

నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను టిఆర్ఎస్ కండువా కప్పుకుంటేనే అందిస్తామని చెప్పి ప్రజలను ఇతర పార్టీ కార్యకర్తలను మభ్యపెట్టి అధికార పార్టీ నేతలు తమ పార్టీలో చేర్చుకుంటున్నారని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీలో చేరితే మాత్రమే మీకు పథకాలు అందుతాయని లేదంటే పథకాలు వర్తింపజేయమని బ్లాక్ మెయిల్ చేస్తూ పార్టీలో చేర్చుకోవడం వల్ల భారతీయ జనతా పార్టీ , ఇతర పార్టీలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడదని ఆయన పేర్కొన్నారు. పథకాల పేరుతో కార్యకర్తలను చేసుకోవడం వల్ల టిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఉపయోగం ఉండకపోవచ్చు అని కూడా ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి అన్నారు . ప్రజలకు ఎవరు ఏం చేస్తున్నారని తెలుసునని గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కనీసం రేషన్ బియ్యం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండి పేదవారికి తిండి తినిపించే స్థితిలో లేని ఈ ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు రాగానే గొర్రెలు ఇస్తామని బర్రెలు ఇస్తామని గహలక్ష్మి పథకం ద్వారా గహాలు నిర్మిస్తామని చెప్పుకుంటూ గత తొమ్మిది సంవత్సరాలుగా గుర్తుకురాని పథకాలు ఇప్పుడు అమలు చేస్తూ గహ లక్ష్మీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఇండ్లను కేంద్ర ప్రభుత్వ వాటా ఎంత ఉందో రాష్ట్ర నాయకులు స్థానిక ఎమ్మెల్యే పేద ప్రజలకు చెప్పాలని ఇలాంటి మోసపూరిత మాటలను చెప్పుతూ పేద ప్రజలను మోసం చేసుకుంటూ వారికి పార్టీ కండువాలను కప్పుకుంటూ మా పార్టీ అందరికంటే గొప్పగా ఉందని చెప్పుకోవడం వల్ల ఎటువంటి లాభం లేదని వచ్చే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ ఓటమి ఖాయమని బి ఆర్ ఎస్ పార్టీ ఓటమి కోసం అహర్నిశలు మా పార్టీ కార్యకర్తలు కష్టపడి బి ఆర్ ఎస్ పార్టీని ఓడిస్తారని మహేందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికైనా బి ఆర్ ఎస్ నేతలు ఇతర పార్టీల కార్యకర్తలను బెదిరించి ప్రలోభాలకు గురిపెట్టి తమ పార్టీలో చేర్చుకోవడం మానుకోవాలని లేదంటే గట్టి సమాధానం చెప్పాల్సి ఉంటుందని బి ఆర్ ఎస్ పార్టీ నీ పార్టీ నాయకులను ఆయన హెచ్చరించారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో పలు ఎరువుల పురుగుమందుల దుకాణాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బిల్లు లేకుండా రైతులకు ఎరువులు కాని పురుగు మందులు కాని అమ్మరాదు అని తెలిపారు. అదేవిధంగా రైతులు ఆధార్ విధిగా తీసుకుని వచ్చిన వాళ్ళకే మందులు ఇవ్వాలని ఆదేశించారు. దుకాణంలో మందుల వివరాలను నోటీసు బోర్డు పై ఉంచాలని, నిషేధిత మందులను అమరాదని, స్టాకు రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉండాలని, అలా లేని వారి దుకాణాల లైసెన్స్‌ను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, తొర్రుర్ వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజ, రైతులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం మహాసభలు విజయవంతం

నవతెలంగాణ-మహబూబాబాద్

తమిళనాడు రాష్ట్రంలో నమకల్ జిల్లా కేంద్రంలో ఈనెల 19 నుండి 21 వరకు జరిగిన ఆదివాసి ఆల్ ఇండియా మహాసభలో విజయవంతమైనట్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు వెంకన్న ఆంగోతి వెంకన్న తెలిపారు. ఈ మహాసభ దేశంలో గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి తీర్మానాలు చేసినట్టు తెలిపారు ఒకటి గిరిజన విద్య రెండోది అట్రాస్ట్ సిటీ చట్టం గిరిజన మహిళ చట్టం మూడు కమిషన్లు వేశారని అన్నారు. ఈ మూడు చట్టాలు మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ జిల్లాలో మహాసభ స్ఫూర్తి తీసుకొని జిల్లా వ్యాప్తంగా గిరిజనులని ఏకం చేసి గిరిజన సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ మహాసభ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24న ఎంపీపీ ఎస్ స్కూల్ మార్కెట్ దగ్గర, 25వ తారీకు మున్సిపాలిటీ కార్యాలయంలో అన్ని రకాల కార్మికులందరికీ లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికునికి మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ క్యాంపులో 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కృషితోనే తొర్రూరు పట్టణం సుందరంగా ఉందన్నారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం సామాగ్రిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నామని, కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం మెడికల్ క్యాంపుతో పాటు సూచనలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 60 ఏళ్లు నిండిన కార్మికులు మరణించిన కుటుంబంలో ఒకరిని నియామకం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. కార్మికులకు మున్సిపాలిటీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో తొర్రూర్ పట్టణాన్ని మరింత సుందరంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దౌర్జన్యం చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-నరసింహులపేట

ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి దళిత మహిళ అంగన్వాడి ఉద్యోగుల పైన పోలీసులు దౌర్జన్యం చేసి కులం పేరుతో దూశించి, కొట్టి గాయపరిచిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కురంది సురేష్ మందుల యాకూబ్ లు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కెవిపిఎస్ మండల కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. కెవిపిఎస్ అధ్యక్షకార్యదర్శులు కురంది సురేష్ మందుల యాకుబ్‌లు మాట్లాడుతూ అంగన్వాడీ ఆదివాసి, దళిత మహిళలపై దాడి చేసిన ఎస్ఐ, సీఐ, డీఎస్పీ తదితరుల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పోలీసులే దాడి చేసి పైగా పోలీసులను అంగన్వాడి ఉద్యోగులే కొట్టినట్లుగా అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. తక్షణమే ఆదివాసి దళిత అంగన్వాడి ఉద్యోగులపై దాడులు ఆపాలని పెట్టిన కేసులు ఎత్తివేయాలని వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాపితంగా అంగన్ వాడి మహిళలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలిపింది. అంగన్ వాడీలపై పోలీసు దౌర్జన్యాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆయుష్మాన్ భారత్ సేవలు

ప్రారంభించిన డిఎంహెచ్ఓ అంబరీష

నవతెలంగాణ-గూడూరు



గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆయుష్మాన్ భారత్ సేవలను జిల్లా వైద్య అధికారి ఏ అంబరీష, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య వేళ వైద్య శిబిరానికి మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ నుండి డాక్టర్లు వచ్చి వైద్య శిబిరంలో పాల్గొంటారని ,వైద్య సేవలు స్త్రీ, గర్భ సంబంధిత పిల్లల వైద్య శాస్త్ర చికిత్స చెవి, ముక్కు, గొంతు, కండ్లు, వివిధ రకాల మానసిక వ్యాధులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ కాలేజీ డాక్టర్ల సిహెచ్ శ్రీరామ్, జనరల్ మెడిసిన్ కే.స్వప్న, జనరల్ సర్జన్ పి.ప్రణీత, ఆప్టిక్ గైనిక్ రాధిక సైకియాట్రి కె.ప్రదీప్, పీడియాట్రిషన్ డాక్టర్ ఫ్లోరెన్స్ డాక్టర్ శ్రావణి, ఓస్తమాలజీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు లక్ష్మణ్ నాయక్, శ్రీనివాస్, రమేష్, భరత్ రెడ్డి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల నిరసనలు





నవతెలంగాణ-మరిపెడ

అంగన్వాడి ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ వెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం12వరోజు సమ్మెలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర అంగన్వాడి టీచర్స్ అండ్ వేల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె జరిగింది. 12 రోజులైనా ప్రభుత్వం స్పందించక పోవడంతో అంగన్వాడి ఉద్యోగులు ప్లేట్లు పట్టుకొని దీక్షాటన చేశారు.ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యోగులపై కేసులు పెడతాం జైల్లో పెడతాం అంటూ సమ్మెలో ఉన్న మాపై ఐసిడిఎస్ అధికారులు వేధించడం సరైంది కాదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలుజ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప, తదితరులు ఉన్నారు.

గార్ల : అంగన్ వాడీల నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం 12 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో అంగన్వాడీలు ఒంటికాలు పై నిలుచొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీలు పేరుకు ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడుతున్నప్పటికి వేతనాలు అరకొరగా ఉన్నాయని, దీంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు.రెండు వారాలుగా మహిళలు హక్కుల కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. తక్షణమే అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులతో చర్చించి సమ్మె పరిష్కారానికి కృషిచేయాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో నీలాదేవి, టి.పద్మ, వి.సుజాత, బి.కృష్ణకుమారి, కె.వసంత, ఎమ్మాల్య, శ్రీ లక్ష్మీ కనకతార, ఆయాలు గోరి, జాముని, అనసూర్య తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో మహారాష్ట్ర కూలీ మృతి

నవతెలంగాణ-మరిపెడ

విద్యుత్ షాకుతో మహారాష్ట్రకు చెందిన మహిళ కూలీ దుర్మరణం చెందింది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్‌రాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జర్పుల తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం .. మహారాష్ట్రకు చెందిన మహిళా కూలి గుర్రు మలే పూర్ణిమ (40) తన భర్త ముఖేష్‌తో పాటు ఇద్దరు పిల్లలను తీసుకొని బతుకుదెరువు కోసం ఇక్కడికి వలస వచ్చారు. గత కొంతకాలంగా మండలంలోని భూక్యతాండాలో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సమీపంలోని బీచ్‌రాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జర్పులతండాకు చెందిన బానోత్ అర్జున్ ఇంటి నిర్మాణ నిమిత్తం కూలీ పనులకు వెళ్లారు. అక్కడ ఇంటి వద్ద కంకర సువ్వ స్లాబు పైకి మోస్తున్న క్రమంలో 11 కెవి ఇనుప సువ్వా తగిలి పూర్ణిమ అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టన్ నిమిత్తం కోసం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త, కూతురు ఉన్నారు. పొట్టకూటి కోసం మహారాష్ట్ర నుంచి ఇక్కడికి వచ్చి అకారణంగా మృతి చెందిన విషయం అక్కడి బంధువులు తేలవడంతో వారి రోదనలు మిన్నంటాయి. మతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

వికాస్ పాఠశాలలో కౌన్సిల్ ఎలక్షన్ నిర్వహణ

కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజుల క్రితం ప్రారంభమైన ప్రాసెస్ ముందుగా నామినేషన్స్, సింబల్ అలాట్మెంట్, ప్రచారం, ఎలక్షన్స్ గా నిర్వహించడం జరిగింది. నేడు ఎలక్షన్ ప్రాసెస్ నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో జరిగే అనేక కార్యక్రమాలపై, అనేక రకాలైన విషయాలపై నామినేట్ చేయబడిన విద్యార్థులు ఓటర్స్ కి వాగ్దానాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, డైరెక్టర్స్ కేవీ రెడ్డి, విజయభాస్కర్, శ్రీలత, ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీలు మారినా వారికి టికెట్ ఇవ్వద్దు : రవి

నవతెలంగాణ-గార్ల

గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గుర్తు పై గెలిచి పార్టీలు మారినా వారికి ఈ సారి జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇవ్వ వద్దని మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎద్దు రవి అన్నారు. మండలంలోని ముల్కనూరు పంచాయతీ గుంపెళ్లగూడెం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో రవి మాట్లాడారు. 2014, 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున కష్టపడి ఎమ్మెల్యేలను గెలిపిస్తే కార్యకర్తలను, ప్రజలను మోసం చేసి అధికార పార్టీలోకి పోయి కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలను విస్మరించి ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని నష్టపరిచిన వ్యక్తులకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించిన ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారినప్పటికీ కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని 10 సంవత్సరాల పాటు నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న వారికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసేందుకు టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపునకు సమిష్టిగా కష్టపడి గెలిపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీలు మారిన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న వారికి ఇల్లందు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సిద్దబోయిన జనార్ధన్ దొర, సయ్యద్ హకీమ్, ఎద్దు నాగరాజు, వట్టం నాగేశ్వరరావు,బి భద్రమ్మ, జయమ్మ, సావిత్రమ్మ, కష్ణ, శ్రీను, స్వరూప, వెంకన్న, కుమార్ దొర, రామలక్ష్మణు, సంగయ్య , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో ఆహార వారోత్సవాలు

గృహిణులు ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి- సర్పంచ్ నీలం యాకయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి



సెప్టెంబర్ 1 నుండి 30 తేదీ వరకు నిర్వహించే పోషకాహార వారోత్సవాలలో భాగంగా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నాడు పోషక హేరా వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.సుగుణ పాల్గొని మాట్లాడుతూ తల్లులను ఉద్దేశించి గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల వయసు పిల్లల వరకు వెయ్యి రోజులు తీసుకోవలసిన మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎన్.జ్యోతి, పి.కవిత, జి.రాజా కుమారి, ఆశా వర్కర్లు ఎం.విజయ, ఈ.లిత, సిహెచ్.సుహాసిని, అంగన్వాడి ఆయా సమ్మక్క, గర్భిణీలు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టుల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులకు గూడూర్ ఒలంపిక్ అసోసియేషన్స్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రేగ పాపయ్య, శుక్రవారం టీ షర్టులను బహుకరించారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించబోతున్న 2023 24 జోనల్ స్థాయి క్రీడోత్సవాల్లో సందర్భంగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరికీ టీ షర్టులను బహుకరించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు పాపయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నిర్మల ,లక్ష్మి, వెంకటేశ్వర్లు రావు, వెంకటేశ్వర్లు, దేవేందర్, భారతి ,సదర్ లాల్, నగేష్, శ్రీను, భారత్ తదితరులు పాల్గొన్నారు